


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499




సంపుటి : 14 సంచిక : 50 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 18-02-2026 పేజీలు :12 వెల :03/-


# లైఫ్ సైన్సెస్ పెట్టుబడులకు తెలంగాణ అగ్రగామి

**-బయోఏషియా వేదికగా ప్రపంచ దిగ్గజాలతో సీఎం భేటీ**

**-భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రత్యేక జోన్ ప్రతిపాదన**

**-జీనోమ్ వ్యాలీలో భారీ ప్రాజెక్టులకు ఒప్పందాలు**



లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించి హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే అనేక సంస్థలు హైదరాబాద్‌ను కేంద్రంగా తీసుకుని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేశాయని పారిశ్రామిక వేత్తలకు వివరించారు. బయోఏషియా రెండు వేల ఇరవై ఆరు ప్రపంచస్థాయి సదస్సు ప్రారంభం సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. జీవవైజ్ఞానిక రంగంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ముఖ్యంగా ఇన్నోవేషన్ కేంద్రాల ఏర్పాటుకు అనుగుణంగా భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రత్యేక జోన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. రాష్ట్రంలో విధాన స్థిరత్వం, మౌలిక వసతులు, నైపుణ్య వనరులు ఉన్నాయని పెట్టుబడిదారులకు వివరించారు.

# కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**-ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని పవన్ కళ్యాణ్,జగన్ ఆకాంక్ష**





బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలంగా ప్రజా జీవితంలో కొనసాగుతున్న నాయకుడు కేసీఆర్ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని, సంపూర్ణ ఆయురారోగ్యాలను, సుఖసంతోషాలను భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. వైఎస్ జగన్ కూడా కేసీఆర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకున్నారు. ప్రజా సేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు. ఇద్దరు నాయకులు తమ సామాజిక మాధ్యమ వేదికల ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయ భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, వ్యక్తిగతంగా శుభాకాంక్షలు తెలపడం గమనార్హమైంది.

## నేటి నుంచి ఏపీ లో శనగల కొనుగోళ్లు షురూ

**-15 రోజుల లోపు రైతులకు నగదు చెల్లింపులు**

**-వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి**



**అమరావతి, ఫిబ్రవరి 17:** రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్యవసాయం & రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ అనుమతితో రబీ సీజన్ 2025-26 లో పండించిన శనగలను ద్వారా 94,500 మెట్రిక్ టన్నుల శెనగల కొనుగోళ్లకు ధర మద్దతు పథకం అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుండి మంగళవారం ఆదేశాలు అందాయని, నేటి నుంచి జవి ఆ్రా ద్వారా అన్ని జిల్లాల్లో కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. ఉన్న కొనుగోళ్లను పర్యవేక్షిస్తాయని, అవసరమైన మార్గదర్శకాలను ఇప్పటికే జారీ చేసినట్లు పేర్కొన్నారు.

## దిగొస్తున్న బంగారం



**బిజినెస్ :** వివాహాలు, శుభకార్యాల సీజన్ మొదలైన వేళ ఒ బంగారం ధరలు ఒక్కసారిగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం.22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది.

## అసెంబ్లీలో పని చేయని మైకులు



**అమరావతి బ్యూరో :** అసెంబ్లీలో మైకులు పని చేయకపోవడంతో ప్రారంభమైన కొద్ది సేపటికే ఉభయసభలను గంటపాటు వాయిదా వేయాల్సిన పరిస్థితి మంగళవారం ఏర్పడింది. ఉదయం 9 గంటలకు స్పీకర్ స్థానంలో ఉపసభాపతి కె రఘురామ కృష్ణరాజు ఉండగా శాసనసభ ప్రారంభమైంది. అయితే, మైకులు పనిచేయకపోవడంతో వెంటనే సభను గంటపాటు వాయిదా వేశారు.

## కెనడాపై న్యూజిలాండ్ ఘన విజయం




టీ20 వరల్డ్‌కప్ 2026లో ఇవాళ జరిగిన మ్యాచ్ లో కెనడాపై న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కెనడా ఇచ్చిన 174 పరుగుల టార్గెట్ ను 15.1 ఓవర్లలోనే న్యూజిలాండ్ అందుకుంది. టీ20 ప్రపంచ కప్2026: కెనడాపై న్యూజిలాండ్ ఘన విజయం. టీ20 వరల్డ్‌కప్ 2026లో ఇవాళ(మంగళవారం) జరిగిన మ్యాచ్ లో కెనడాపై న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా న్యూజిలాండ్, కెనడా జట్లు తలపడ్డాయి. తొలుత టాస్ గెలిచిన కెనడా బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 173 పరుగులు చేసింది. న్యూజిలాండ్ 15.1 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది.మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచిన కెనడా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్ యువరాజ్ సమ్రా బ్యాట్‌తో(65 బంతుల్లో 110 పరుగులు) రాణించాడు. 58 బంతుల్లోనే శతకం నమోదు చేశాడు. ఈ క్రమంలో అతి పిన్న వయసులో (19 ఏళ్ల141 రోజులు) టీ20 వరల్డ్ కప్‌లో సెంచరీ చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డ్ పాకిస్తాన్ బ్యాటర్ అహ్మద్ షెహజాద్(22 ఏళ్ల 127 రోజులు) పేరిట ఉండేది.

## బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రెహమాన్

**ప్రమాణ స్వీకారానికి హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా**

**రెహమాన్‌ను దేశ పర్యటనకు ఆహ్వానిస్తూ ప్రధాని మోడీ లేఖ**

**ఢాకా:** బంగ్లాదేశ్ ఎన్నికలు ముగిసిన ఐదు రోజుల తర్వాత, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ మంగళవారం నూతన ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన ప్రధాని రెహమాన్ ఇరవై ఐదు మంది క్యాబినెట్ మంత్రులు, ఇరవై నాలుగు మంది సహాయ మంత్రులతో కూడిన బృందానికి నాయకత్వం వహిస్తారు. వీరందరితో అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయించారు. పార్లమెంటు సౌత్ ప్లాజాలో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 1,200 మంది విదేశీ, దేశీయ అతిథులు హాజరయ్యారు.

## తక్షణమే పిఆర్‌సి హెచ్చరిక

**-యుటిఎఫ్ రణభేరి 2.0 డిమాండ్**

**-లేని పక్షంలో ఉపాధ్యాయుల చలో సచివాలయం**

**-వక్తల హెచ్చరిక**

విజయవాడలోని ధర్నా చౌక్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చారు.

## 2కె రన్ లో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మి



**పాకల బీచ్ ఫెస్టివల్ పై అవగాహన**

**తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

**మార్కాపురం నియోజకవర్గం పొదిలి టౌన్ లో నిర్వహించిన 2 కే రన్**

## సంక్షేమం-అభివృద్ధే లక్ష్యం

**జిల్లాలో సాగునీటి బడ్జెట్‌పై చర్చలో కూటమి ఎమ్మెల్యేలు**

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని టిడిపి కూటమికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు తెలిపారు. రాష్ట్ర శాసనసభలో మంగళవారం నాడు బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చ కొనసాగింది. చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు మాట్లాడుతూ.. సమస్యలున్నా ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించిందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చిన్నాంగా బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని అన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ.. ఆదాయ, వ్యయాలను దృష్టిలో ఉంచుకుని నిరుపేదలను ఆదుకోవడం, ప్రాంతీయ అసమానతలు తొలగించడం ప్రాథమిక లక్ష్యంగా బడ్జెట్‌ను ప్రతిపాదించారన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం రాహత్' పథకం మహా వరం బద్వేల్ ఏ ఎం సి చైర్మన్ సుప్రజ

బద్వేల్ ఫిబ్రవరి 17 (పల్లె వెలుగు)



రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునేందుకు గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం 'పీఎం రాహత్' పథకం ద్వారా కీలక ముందడుగు వేసింది. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఉచితంగా అత్యవసర వైద్యసేవలు అందించి ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో ఈ మానవతా నిర్ణయం తీసుకున్నట్లు బద్వేల్ మున్సిపల్ చైర్మన్ సుప్రజ తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందడంతో పాటు, ఆర్థిక భారం లేకుండా మెరుగైన చికిత్స పొందే అవకాశం కలుగుతుందన్నారు. పథకం ముఖ్య ప్రయోజనాలు: ప్రమాదం జరిగిన వెంటనే సువర్ణ గంటలో (గోల్డెన్ అవర్) అత్యవసర చికిత్స అందజేత. ఏ రకమైన రోడ్డు ప్రమాదమైనా రూ. 1.50 లక్షల వరకు ఉచిత చికిత్స. ప్రమాదం జరిగిన రోజు నుంచి ఏడు రోజుల వరకు ఉచిత వైద్యం. 112కు ఫోన్ చేస్తే ప్రమాదస్థలానికి అంబులెన్స్ సౌకర్యం. ఈ పథకం ద్వారా ప్రతి రోడ్డు ప్రమాద బాధితుడికి తక్షణమే ప్రాణరక్షణ చికిత్స అందడం దేశవ్యాప్తంగా అమలవుతున్న ఒక మానవతా చర్యగా నిలుస్తుందని సుప్రజ పేర్కొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి: ఎంఈఓ

మహానంది, పల్లె వెలుగు



మహానంది మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యా అధికారి రామసుబ్బయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 2026, 27 విద్యా సంవత్సరానికి, ఉచిత విద్య హక్కు చట్టం 2009 కింద.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,వర్గాల పిల్లలకు ప్రైవేట్ బడుల్లో 25 శాతం ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఉచిత విద్య అందించనున్నారు.ఈ నెల 20వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకు పాఠశాల ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆదాయం, కుల, నివాస, రేషన్, జనన, ఆధార్ వంటి ధృవ పత్రాలు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.ఆన్లైన్ లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుందని,ఎంపికైన విద్యార్థులకు ఏ పాఠశాల అన్న విషయం చరవాణికి సందేశం వస్తుందని తెలిపారు. మరింత సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800425899 కు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శోభాయమానంగా రథోత్సవం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 17 :

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో అత్యంత శోభాయమానంగా మంగళవారం సాయంత్రం రథోత్సవ కార్యక్రమం జరిగింది. రథోత్సవాన్ని పూలతో ముస్తాబు చేసి శోభాయమానంగా తీర్చిదిద్దారు. పరమేశ్వరుడు కొలువైన క్షేత్రంలో రథోత్సవం తిరుగుతూ ఉంటే భక్తులు దీవమైన ఘట్టాన్ని దర్శించుకుని ఆధ్యాత్మిక అనుభూతికి లోనయ్యారు. ఉత్సవమూర్తులైన అమ్మవారిని ప్రతిష్టించగానే "హర హర మహాదేవ" "శంభో శంకర" అంటూ భక్తుల నినాదాలతో ఓంకార పుణ్యక్షేత్రం మారుమ్రోగిపోయింది.చిన్న పెద్ద తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో రథోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు. వేలాది మంది భక్తజనం గంటల తరబడి వేచి ఉండి రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించి అద్భుతమైన అనుభూతికి లోనై భక్తజనం పులకించిపోయింది. రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జగన్మోహన్ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్, చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, దేవస్థానం మండలి సభ్యులు, పురోహితులు మృగపాని శర్మ, చక్రపాణి శర్మతో పాటు పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులయ్యారు.

# సోలార్ వాడండి విద్యుత్ బిల్లు తగ్గించుకోండి

మాన్వి దేవేంద్రప్ప

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్.





ఆదోని (పల్లె వెలుగు):

ఈరోజు ఆదోని నియోజకవర్గం పెద్ద హరివాణం గ్రామంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై అవగహన కార్యక్రమం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోలార్ ఎంత అభివృద్ధి చెందుతే ప్రజలకు విద్యుత్ బిల్లులు భారం తగ్గిపోతుందని ఆయన అన్నారు. సోలార్ యూనిట్ గురించి తెలుసుకోవాలంటే కర్నూలు తదితర పట్టణాలకు వెళ్లి తెలుసుకోవాల్సి వస్తుంది, ఇప్పుడు సొంత ఊరికే వచ్చి అవగహన కల్పిస్తున్నారు. సోలార్ యూనిట్ రావడం వల్ల పెద్ద హరివాణం ప్రజలకు అందుబాటులోకి రావడం ఆశించదగిన విషయం అన్నారు.ప్రతి ఒక్కరూ సోలార్ పై అవగాహన చూసుకోవాలి. రాబోయే కాలంలో పూర్తిగా విద్యుత్ సోలార్ నుండి వెలుపడుతుందని ఆయన తెలిపారు.ఈ యాంత్రిక వ్యవస్థలో విద్యుత్ లేనిది ఏ పని జరగడం లేదు, విద్యుత్ వాడకం వల్ల ఆర్థికభారం(కరెంట్ బిల్లు) పెరుగుతుంది. వీటివల్ల బడా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక భారం పెరుగుతుండడం వల్ల కొన్ని సంస్థలు మూతపడుతున్నాయి, ప్రత్యామ్నాయంగా సోలార్ ఎంత అభివృద్ధి చెందుతే పారిశ్రామికవేత్తలకు సంస్థలకు, పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలార్ &విద్యుత్ అధికారులు మహేశ్వర్ రెడ్డి, పురుషోత్తం, వీరేంద్ర, కళింగ లింగన్న, ఉలితప్ప, బీరప్ప, హాలివి చిన్న రమేష్, సిధాప్ప పంచాయతీ వెంకప్ప పాల్గొన్నారు.

# ఆదోని అన్నా క్యాంటీన్లకు పాలకమండలి నియామకాలు

అన్న క్యాంటీన్ చైర్మన్లుగా వెల్లాల లలితమ్మ, ఏవి సురేష్ మరియు చిన్న నియామకం.







ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని మూడు అన్నా క్యాంటీన్లకు పాలకమండలి నియామకాలు చేస్తూ మున్సిపల్ కమిషనర్ ఈరోజు జిఓ విడుదల చేయడం జరిగింది.పాత పోస్ట్ ఆఫీస్ పక్కన పాత లైబ్రరీ అన్నా క్యాంటీన్ చైర్మన్ గా వెల్లాల లలితమ్మ, శ్రీనివాస భవన్ హోటల్ ఎదురుగా ఉన్న అన్నా క్యాంటీన్ చైర్మన్ ఏవి సురేష్, స్త్రీలు చిన్న పిల్లలు హాస్పిటల్ దగ్గర ఉన్న అన్నా క్యాంటీన్ చైర్మన్ గా కౌన్సిలర్ చిన్న ను నియామకం చేసినట్లు జిఓ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి కౌన్సిలర్లు వెల్లాల లలితమ్మ, సురేష్, చిన్న మాట్లాడుతూ మిమ్మల్ని అన్నా క్యాంటీన్లకు చైర్మన్లుగా నియామకం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి అన్న హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మా పైన నమ్మకం ఉంచి చైర్మన్ పదవులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని, అలాగే అన్నా క్యాంటీన్ల ఎప్పటికప్పుడు తనిఖీ చేసి తప్పుప్పొలను సరిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ భూమిని స్వాధీనపరుచుకుని అక్రమ ప్లాట్లను తొలగించాలి

డిప్యూటీ తహసిల్దార్ కు వినతి





మంత్రాలయం పల్లె వెలుగు ఫిబ్రవరి 17

మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామం లోని సర్వే నెంబర్ 164, 164జు1, 164సి, 164ఇ1, మరియు 164 ఈ1ఏలో పూర్తి విస్తీర్ణం 1.54 ఎకరములు ప్రభుత్వ భూమి స్వాధీన పరుచుకుని అక్రమ ప్లాట్లను తొలగించాలని మంత్రాలయం మండల డిప్యూటీ తహసిల్దార్ రాఘవేంద్రకు నేపాల్, రత్నం, రంగన్న, సాల్మన్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఎంక్వయిరీ చేసి ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వభూమిలో 10 మంది పొజిషన్లో ఉన్నారు.06-0 3- 2020 ఏపీ హైకోర్టును ఆశ్రయించగా పదిమందికి అనుకూలంగానే ఏపీ హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ పదిమందిలో సుజానమ్మ ,, బుజ్జమ్మ ,ఎరుకల శివమ్మ, కుండ యేసయ్య, గజ్జి భాస్కర్ ఇంటి వరకు ప్రభుత్వ భూమి ఉంది. మూడు సెంట్లు కన్నా ఎక్కువగాఆక్రమించుకున్నారు. కావున వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని, అక్రమంగా ప్లాట్లు నిర్మించుకున్న ప్లాట్ ను విచారణ చేసి, స్థలము లేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని తెలిపారు. నిరుపేద ప్రజలకు మూడు సెంట్లు ప్లాట్ ఇచ్చి ఇల్లు కట్టించాలని, తెలిపారు. ఎస్సీ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం, సాల్మను, చార్లెస్, శాంతిరాజు, ప్రకాశం దేవ సహాయం, సంసోను, లాజరు, మహానంది, స్వామి దాసు, కొర్నేలు, లక్ష్మన్న, యాకోబు, ప్రకాశం, ఏసేపు, సామ్ సోను, ప్రభాకర్, రంగప్ప, దేవారం, తేలన్న, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో 'జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం'

పల్లె వెలుగు -ప్యాపిలి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్యాపిలి వైద్యాధికారి డాక్టర్ సాయిశ్రీ,రాఘవేంద్ర గౌడ్ విద్యార్థినులకు నులిపురుగుల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.వారు మాట్లాడుతూ విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు పోషకాహార లోపం వల్ల కలిగే రక్తహీనత పట్ల అప్రమత్తంగా ఉండాలని భోజనానికి ముందు, మరుగుదొడ్ల వాడకం తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని ఆకుకూరలు, కూరగాయలను శుభ్రంగా కడిగి, బాగా ఉడికించిన తర్వాతే తీసుకోవాలని చెప్పులు ధరించడం, ఇంటి వద్ద మరుగుదొడ్లు నిర్మించుకుని వాటిని తప్పనిసరిగా వాడటం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చు. 97.4% లక్ష్యం పూర్తి అనంతరం విద్యార్థినులకు 400 ఎం.జి. ఆల్బండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వైద్యుల సమక్షంలో విద్యార్థినులు ఈ మాత్రలను నమిలి మింగారు. మండలంలోని 12 సచివాలయాల పరిధిలో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాల్లో మొత్తం 8143 మంది చిన్నారులకు గాను, 7945 మందికి మాత్రలు వేసి 97.4% పురోగతి సాధించినట్లు అధికారులు వెల్లడించారు. ఈరోజు బడికి రాని విద్యార్థులకు ఈ నెల 24 వతేది నిర్వహించే 'మప్ అప్' కార్యక్రమంలో మాత్రలు వేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళదేవి, సి.హెచ్.ఓ.లు సుమతీదేవి, సరోజ, మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, ఏ.ఎన్.ఎం. అరుణభాయ్, ఆశా కార్యకర్తలు నీలమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఆల్బండాజోల్ మాత్రలను వేస్తున్న వైద్య సిబ్బంది.



పల్లె వెలుగు



# ఓంకారంలో కాటమరాజు జయంతి వేడుకలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 17:-** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో మంగళవారం కాటమరాజు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గుండుమల్ల తిప్పయ్య స్వామి,కాటమరాజు సాంస్కృతి పరిరక్షణ సమితి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ చింతల మోహన్ రావు యాదవ్, జనరల్ సెక్రెటరీ నాగన్న,యాదవ అన్నదాన సత్రం నిర్వాహకులు ఆవుల వెంకటసుబ్బయ్య, చింతల రాజేశ్వరరావు, యామారపు దస్తగిరి, సంజన్న,చిన్న సంజన్న భోజనం ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపూర్ జిల్లా మాజీ చైర్మన్ గుండుమల తిప్పయ్య స్వామికి యాదవ సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కాటమరాజు జయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 12వ తారీకు నుంచి 22వ తేదీ వరకు జరుగుతూ ఉండగా ఓంకార క్షేత్రంలో కాటమరాజు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి ఫౌండర్



చింతల మోహన్ రావు మాట్లాడుతూ కాటమరాజు 12వ శతాబ్దానికి చెందిన మహారాజని ఆ రోజుల్లోనే పశుపోషణ అభివృద్ధికై తన మంత్రివర్గంలో ప్రత్యేకమైన కమిటీ కేటాయించి ప్రకృతిని పర్యావరణం, వ్యవసాయం, పరిశుంపదలను కాపాడటానికి కృషి చేశారని అన్నారు. నోరులేని మూగజీవాల కొరకు యుద్ధాలు చేసిన చరిత్రను మనము గతంలో పాఠ్యాంశాలలో చదువుకున్నాం కానీ, ఈరోజు అటువంటి పాఠ్యాంశాలు లేకపోవడం వలన అటువంటి ప్రయత్నాలు చేసిన రాజుల గురించి తెలుసుకో లేకపోవడం వల్ల పశుసంపదను



పర్యావరణాన్ని, ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి సారించలేక పోతున్నా మని అన్నారు. ఈ రోజుల్లో పండించే పంటల వలన మనుషులు ఆరోగ్యాలు క్షీణించి పోతున్నాయని కాటమరాజు ఆశయాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతిని మనం కాపాడితే మానవులను ప్రకృతి కాపాడుతుంది అన్న సిద్ధాంతాలను ఎప్పటికీ మర్చిపోకూడదని గుర్తు చేశారు.ఎన్నో ప్రకృతి విపత్తులు జరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్క పౌరుడి పైన ఉందని తెలియజేశారు.

# మైనారిటీలంటే జగన్ కు చిత్తశుద్ధి లేదు

-సొంత జిల్లా లో కడప హజ్ హౌస్ కు ఒక్క పైసా ఇవ్వలేదు

-మైనారిటీల పట్ల జగన్ వ్యవహార శైలిపై అసెంబ్లీలో విరుచుకుపడ్డ మంత్రి ఫరూక్

-అమరావతిలో సకల సౌకర్యాలతో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటు

-విజయవాడ నుంచి హజ్ కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం

-ప్రశ్నోత్తరాల్లో స్పష్టం చేసిన మైనారిటీ మంత్రి ఫరూక్

**అమరావతి . ఫిబ్రవరి 17. (పల్లె వెలుగు ):** మైనారిటీలంటే జగన్ కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విరుచుకుపడ్డారు. సొంత జిల్లా కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. 25 కోట్లు మంజూరు చేసి,రూ.13 కోట్లతో భవన నిర్మాణం, సౌకర్యాలు ఏర్పాటు చేస్తే.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ పెండింగ్ పనుల పూర్తికి ఒక పైసా కూడా విదల్చలేదని మంత్రి ఎద్దేవా చేశారు. మంగళవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో హజ్ హౌస్ నిర్మాణం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు.లి హైదరాబాద్ హజ్ హౌస్ నిర్మాణం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ నడిబొడ్డున ప్రత్యేకంగా జీవో ఇచ్చి, అసెంబ్లీలో పాస్ చేసి పదకొండు అంతస్తులతో ముంబైలో ఉన్న సెంట్రల్ హజ్ హౌస్ కు ధీటుగా చంద్రబాబు నేతృత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా హజ్ హౌస్ నిర్మించడం, సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో హైదరాబాదులో ఎంబార్కేషన్ సెంటర్



ఉండేది కాదని, అప్పటి ప్రధాని వాజ్ పేయి తో మాట్లాడి,ప్రత్యేక అపాయింట్మెంట్ ఇప్పించి, జస్వంత్ సింగ్ ని పిలిపించి కేవలం పది నిమిషాల వ్యవధిలో ఎంబార్కేషన్ సెంటర్ మంజూరు చేయించిన చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి, మైనారిటీ పట్ల ఉన్న నిబద్ధత ను మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. నిష్ణాతులైన ఆర్కిటెక్ లతో ప్లాన్ రూపొందించి నిర్మించిన హైదరాబాద్ హజ్ హౌస్ ను ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాల్లో హజ్ హౌస్ ల నిర్మాణాలు ప్రారంభించారన్నారు. జగన్ వ్యవహార శైలిపై ధ్వజమెత్తిన మంత్రిలి. రాష్ట్రం విడిపోయిన సందర్భంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం హజ్ హౌస్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి ఫరూక్ అన్నారు.అందుకు అనుగుణంగానే కడప జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు జిల్లా కేంద్రమైన కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి చంద్రబాబు రూ. 25 కోట్లు మంజూరు చేశారన్నారు.రూ.13 కోట్లు ఖర్చు చేసి భవన నిర్మాణం, ఇతర పనులు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ తన సొంత జిల్లాలో హజ్ హౌస్ పెండింగ్ పనుల పూర్తికి ఒక్క రూపాయి కూడా విదల్చలేదని మంత్రి ఎద్దేవా చేశారు. జగన్ ఆ జిల్లా వాసి కాదా..? మైనారిటీలు అంటే ప్రేమ ఉండాలి కదా..? పులివెందులలో కూడా ముస్లిం మైనారిటీలు చాలామంది ఉన్నారు..! కదా..కానీ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పని కూడా చేయలేదని మంత్రి ఫరూక్ ఘాటుగా స్పష్టం చేశారు. హజ్ భవనంలో కరోనా పేషెంట్లను తీసుకొచ్చి అందులో పెట్టారే తప్ప ఏ మాత్రం అభివృద్ధి చెయ్యలేదని, దీన్నిబట్టి మైనారిటీల పట్ల జగన్ వైఖరి, ఎంత ప్రేమ ఉందో స్పష్టం అవుతున్నదని మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కడప హజ్ హౌస్ ను పూర్తి చేసే బాధ్యత తిరిగి మనమీదే పడిందని, చంద్రబాబు హామీ ఇచ్చారని మంత్రి పేర్కొన్నారు. అమరావతిలో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణం, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.సి ఆర్ డి ఏ పరిధిలో 10 ఎకరాలు కేటాయించాలని మంత్రి నారాయణ గారిని కోరడం జరిగిందన్నారు. మన రాష్ట్రం- మన ఏంబార్కేషన్ సెంటర్ నుంచే హజ్ కు యాత్రికులు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ల నుంచి కాకుండా విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి హజ్ కు వెళ్లే ప్రతి ఒక్కరికి రూ. లక్ష రాయితీ ఆర్థిక సహకారం ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. 2025 లో 72 మంది యాత్రికులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. ఈసారి సుమారు 540 మంది విజయవాడ కేంద్రం నుండి బయలుదేరే అవకాశముందని తెలిపారు. కడప హజ్ హౌస్ భవనం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుని భవనాన్ని వినియోగంలోకి తెస్తామన్నారు. మైనారిటీ ల సంక్షేమానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# రైతులకు వరంగా మారనున్న సహకార బ్యాంకు సందర్శించిన డీసీసీ చైర్మన్ మంచూర్ సూర్యనారాయణ రెడ్డి



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 17( పల్లె వెలుగు)** బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్ల మండలంలోని సహకార బ్యాంకును కడప డిస్ట్రిక్ట్ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ (డీసీసీ బ్యాంక్) చైర్మన్ మంచూర్ సూర్యనారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 106 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ రైతుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. రైతులకు సబ్సిడీ లోన్లు అందించడం ద్వారా పశుసంవర్ధక రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని, ముఖ్యంగా ఎద్దులు, గేదెలు, మేకలు వంటి వాటి పెంపకానికి రుణాలు ఇచ్చి రైతులకు లాభం చేకూర్చుతున్నామని చెప్పారు. దీనివల్ల ప్రతి రైతు తన ఆదాయాన్ని పెంచుకునే అవకాశముంటుందని వివరించారు. ప్రస్తుతం 75 సొసైటీలు, 28 బ్రాంచ్‌లు ఉన్నప్పటికీ, కమర్షియల్ బ్యాంకులకు దీటుగా గోల్డ్ లోన్ సదుపాయం అందిస్తున్నామని తెలిపారు. త్వరలో పోరుమామిళ్లలో కూడా తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్ సేవలను విస్తరించనున్నట్లు చెప్పారు. రైతులకు తక్కువ ధరలో యూరియా సరఫరా చేయాలనే ఉద్దేశంతో ఇప్పటికే జాయింట్ డైరెక్టర్ (జె.డి), జిల్లా కలెక్టర్‌లను కలిసి చర్చించామని తెలిపారు. ప్రతి మండలానికి 50 నుంచి 100 టన్నుల వరకు ఎరువులు సరఫరా చేయడానికి అధికారులు హామీ ఇచ్చారని వెల్లడించారు. ప్రతి సహకార సొసైటీని పెద్ద ఎరువుల షాపుగా అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. రైతుల సూచనలు తీసుకొని వారికి అవసరమైన మంచి పనిముట్లు కూడా అందజేస్తామని, వ్యవసాయ పనులు సులభంగా సాగేందుకు సహకార బ్యాంకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రైతులతో పాటు వ్యాపారస్తులకు కూడా తప్పకుండా రుణాలు అందిస్తామని, కమర్షియల్ బ్యాంకులకు దీటుగా సేవలు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. వ్యవసాయ రంగానికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 10 శాతం బడ్జెట్ కేటాయించడం సంతోషకరమైన విషయమని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహకార బ్యాంకుల ద్వారా రైతులు అప్పుల భారాన్ని తగ్గించుకొని, స్వావలంబనతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 17 :**



పిల్లలలో రక్తహీనతను నివారించేందుకు గాను జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం బండి ఆత్మకూరు మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఒకటి నుండి 19 సంవత్సరముల వయసు లోపల పిల్లలందరికీ మాత్రలను పంపిణీ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు, ఆదర్శ పాఠశాలతో పాటు జూనియర్ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులందరికీ మాత్రలను పంపిణీ చేశారు. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 6,793 మంది పిల్లలు ఉండగా 6,657మందికి మాత్రలను వేశామని, మండలంలో 98 శాతం మంది పిల్లలకు మాత్రలను వేయడం జరిగింది. వైద్యాధికారులు సవిత భావన రెడ్డి, లక్ష్మీదేవి, మునిస్వామి, రవికుమార్, ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పార్నపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి ఆల్బెండజోల్ పిల్లలకు మాత్రలు వేశారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3846 మంది పిల్లలు ఉండగా వారిలో 3524 మందికి మాత్రలను ఇవ్వడం జరిగిందని వైద్యాధికారి దినేష్ కుమార్ పేర్కొన్నారు. 93.1% పిల్లలకు మాత్రలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వెంకటరమణ సూపర్వైజర్ విజయలక్ష్మి,రాజేశ్వరి ఎమ్మెల్యే హెచ్ పి స్వర్ణకుమారి, ఆశవర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో అన్నదానం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 17:**



సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గంలోని వెలుగోడు లో మంగళవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు ఎంకే ఫైజీ కి బెయిల్ వచ్చిందని ఆనందంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి సేవ చేయడమే సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా లక్ష్యమని, ముఖ్యంగా వృద్ధులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనం అందించి వారి ఆశీస్సులు పొందడం తమ ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు హాఫీజ్ షఫీ, కోశాధికారి మోయిన్, కమిటీ సభ్యులు ఇమ్రాన్, మునీర్భ,యాజ్ ఇంతియాజ్, ఫాజులుల్లాహ్,అమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలతో స్పందించండి ప్రభుత్వం

**ఆదోని (పల్లె వెలుగు):**



ఆదోని జిల్లా కోసం అసెంబ్లీలో తూతు మంత్రంగా మాట్లాడిన ఎమ్మెల్యే పార్థసారథి.ఆదోని జిల్లా కోసం డిమాండ్ చేయకుండా కేవలం సలహా మాదిరిగా ఈరోజు అసెంబ్లీలో మాట్లాడటం ఫలితాలనివ్వదు అని ఆదోని ఎమ్మెల్యే పార్థ సారథి ఆదోని జిల్లా సమితి తరఫున తెలియజేస్తున్నాము. ఆదోని జిల్లా డిమాండుతో అయిదు నియోజకవర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించడం, గత తొంభై నాలుగు రోజులుగా సాగుతున్న రిలే దీక్షలు, ధర్నాలు, ర్యాలీల గురించి ప్రజా సంఘాల జేఏసి పోరాటాల గురించి మాట్లాడి ఉంటే ,ప్రభుత్వానికి ఘాటైన వ్యాఖ్యలతో ప్రశ్నించి ఉంటే ఫలితం ఉండేది. ఉద్యమాలకు స్పందించని ప్రభుత్వం ఆదోని జిల్లా ఇస్తే బాగుంటుందని ఎమ్మెల్యే కేవలం సలహా ఇస్తే స్పందిస్తుందనుకోవటం అమాయకత్వమే అవుతుంది కాని గుడ్డికంటే మెల్ల మేలు అనే సామెత ఆధారంగా ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని జిల్లా ప్రస్తావన తీసుకు రావటం స్వాగతించ వలసిన విషయం. రాబోయే రోజుల్లో మరింత దూకుడుగా ఆదోని ప్రాంత నాయకులు ఆదోని జిల్లా కోసం పోరాడాలని లేకపోతే ప్రజల తిరస్కారానికి గురి కాక తప్పదని హెచ్చరిస్తున్నాము.

# పురోహితులకు రక్షణ కల్పించండి

## ఓ అర్చకుల ఆవేదన



సిరివెళ్ల(పల్లె వెలుగు)

సిరివెళ్ల మండల పరిధిలోని రాజానగరం గ్రామంలో సమాజంలో అర్చకత్వాన్ని దైవాన్ని నమ్ముకొని విధులు నిర్వహిస్తున్న పురోహితులకు రక్షణ కల్పించాలని సిరివెళ్ల మండలం రాజనగరం గ్రామానికి చెందిన తంబళ్ల వీరయ్య శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డమండలం నల్లగట్ల గ్రామంలోని శ్రీ ఈశ్వర వీరభద్ర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయనపై జరిగిన దాడిని వివరిస్తూ కన్నీటిపర్వంతమయ్యారు. 45 సంవత్సరాలుగా అర్చక వృత్తిని దైవాన్ని నమ్ముకొని పురోహితునిగా జీవనం సాగిస్తున్నట్లు తెలియజేశారు. గత శివరాత్రి పండుగ రోజు నల్లగట్ల గ్రామంలోని ఈశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో శివునికి పూజలు చేస్తూ హారతి ఇస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు తన పట్ల అన్యాయంగా అమర్యాదగా ప్రవర్తించి పూజలు చేస్తున్న తనను ఆటంకపరిచారని విలపించాడు. 45 సంవత్సరాల అర్చకత్వం 55 సంవత్సరాల వయసుగల తన పట్ల అవమానకరంగా వ్యవహరించి గుడిలో నుండి గెంటివేశారని తెలియజేశారు. 17 సంవత్సరాల వయసుగల చిన్న కుమారుడు ఇటీవల మృతి చెందగా దుఃఖంలో ఉన్న తమ కుటుంబ సభ్యులకు నల్లగట్లలో తనపై జరిగిన దాడి మరింత కృంగదీసినదని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఈవో మరియు ప్రముఖులు తనకు తను చేసే అర్చక వృత్తికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని కన్నీటితో విలపించారు. వీరయ్య కుమారుడు తంబళ్ల దుర్గాప్రసాద్ శర్మ మాట్లాడుతూ వృద్ధుడైన తన తండ్రిపై జరుగుతున్న దాడిని తెలుసుకొని అక్కడికి వెళ్లి దాడి సంఘటనను సెల్ఫోన్ ద్వారా వీడియో తీస్తుండగా తనను విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచి వెంబడించారని దుర్గాప్రసాద్ విలపించారు. గతంలో తన పెదనాన్నను సైతం చిత్రహింసలకు గురి చేశారని తన తమ్ముడు మృతి చెందిన సంఘటనపై పలు అనుమానాలు ఉన్నాయని దైవాన్ని నమ్ముకొని అర్చక వృత్తి చేస్తున్న తమను వేధించడం పట్ల సమాజం ఎటువైపు వెళుతున్నదని విలపించారు. నల్లగట్ల గ్రామంలో రెండు దేవాలయాలు ఉండేవని ఒక దేవాలయం నిర్మాణానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తున్నదని కేసు వాపస్ తీసుకోవాలని బెదిరించినట్లు తెలియజేశారు. ఒక గుడికి సంబంధించి కూలదోచినవారు ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదని కుల ధోసిన వారు ప్రత్యామ్నాయంగా గుడి నిర్మాణం పూర్తి అయిన తరువాత ప్రస్తుతం ఉన్న గుడిపై ఉన్న కోర్టు కేసును వాపస్ తీసుకుంటామని చెప్పినప్పటికీ వినకుండా తమను అవమానకర రీతిలో దాడులు చేయడం దూషించడం అన్యాయమని విలేకరుల ముందు కుటుంబ సభ్యులు విలపించారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు తమ అర్చక వృత్తికి తమకు తగిన రక్షణ కల్పించాలని వీడియో మూలకంగా మీడియా ముందు విలపించారు.

# గోర్లగుట్ట గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



బేతంచెర్ల మండలం గోర్లగుట్ట గ్రామంలో ఎంపీవో రేఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంను మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ రైతుల ఎవరైనా ఫార్మర్ ఐడి చేపించుకొని రైతులు ఉంటే చేపించుకోవాలని తెలియజేశారు ఈ ఐడి ద్వారానే ప్రభుత్వ పథకాలకు అర్హులని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు నందిపల్లె నాగేష్ గోర్లగుట్ట గ్రామ రైతులు చిన్న మద్దిరెడ్డి, మహేష్,మదన చంద్రుడు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి పాఠశాల వేదిక ప్రారంభానికి,డి ఈ ఓ రాక

దొర్నిపాడు ఫిబ్రవరి 17 పల్లె వెలుగు న్యూస్



మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేదిక ప్రారంభానికి బుధవారండి,ఇ,ఓ, జనార్ధన్ రెడ్డి వస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుచెన్నకేశ్వరి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ?..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నూతనంగా ఏర్పాటు చేసిన వేదిక ప్రారంభానికి నంద్యాల జిల్లా డీఈవో పి. జనార్ధన్ రెడ్డి,డిప్యూటీ డీ,ఈ,వో ,డి,టి. శంకర్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని ఆమెతెలిపారు అదేవిధంగా మండలం ఎం,ఈ,ఓ,మనోహర్ రెడ్డి పాల్గొంటున్నారు అన్నారు, అందరూ హాజరై వేదిక ప్రారంభాన్ని విజయవంతంచేయాలని కోరారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం







ఆదోని (పల్లె వెలుగు):

అమావాస్య సందర్భంగా జై హనుమాన్ 41అడుగుల నెట్టేకల్ క్రాసు నందు ప్రతి అమావాస్యకు జరుగు అన్నదాన కార్యక్రమం శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం నందు మధ్యానం 12.30 గంటల నుండి 1.30 గంటల వరకు పద్మశాలి సంఘం మహిళా మండలి అధ్యక్షులు జేరుబండి, శ్యామల, మరియు సెక్రటరీ గుర్రం కృష్ణవేణి ఆధ్వర్యంలో మహిళ మండలి సభ్యులు అందరూ కలిసి అన్నదానం కార్యక్రమం చేయుచున్నారు.అందుకు కులబంధవులు అందరు కలిసి రావాలని తెలియచేయడమైనది.

# నేడే శ్రీ దేవమ్మ దేవి ఆలయంలో తొలి పూజ

-శ్రీ గురు గణపతి పూజ, దేవి నంది, పుణ్యవచనం, వాస్తు,

-సుదర్శన, నవగ్రహ, హోమ కార్యక్రమాలతో మొదటి పూజ





హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 17

గ్రామదేవత శ్రీ దేవమ్మ దేవి, గ్రామాన్ని రక్షించే శక్తి స్వరూపిణిగా ఆరాధించబడే దేవతామూర్తి. ఈమె ఊరి ప్రజలకు వ్యాధులు, ఆపదలు రాకుండా కాపాడే తల్లిగా, గ్రామానికి అధిష్టాన దేవతగా నమ్మబడుతుంది. భక్తులు తమ కోర్కెలు తీర్చే తల్లిగా ఈమెకు పూజలు, జాతరలు నిర్వహిస్తారు. మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో శ్రీ దేవమ్మ దేవి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీ గురు గణపతి పూజ, దేవి నంది, పుణ్యవచనం, వాస్తు, సుదర్శన, నవగ్రహ, హోమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం శ్రీ గణపతి పూజ, దుగ్గ హోమం, శ్రీ దేవమ్మ దేవి విగ్రహ ఊరేగింపు, పసుపు, కుంకుమ ఉడినింపు కార్యక్రమం, మరియు జలధివాస, క్షీరాధివాస, ధ్యానాదివాస, సయ్యదివాస శ్రీ సయ్యదివాస, శ్రీదేవి దీపోత్సవం, హోమాలు. శుక్రవారం మధ్యాహ్నం 12-10 గంటలకు వృషభలగ్న విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి శ్రీ దేవమ్మ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి మహా మంగళహారతి ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలతో పాటు ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# దశాబ్దాలు గడుస్తున్నఅభివృద్ధికి నోచుకో ని ముచ్చట్ల మల్లికార్జున స్వామి ఆలయం

-శిథిలావస్థకు చేరుకున్న గాలి గోపురం, రథం





పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 17)

బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన పురాతన దేవాలయం ముచ్చట్ల దేవస్థానం చరిత్ర గల దేవస్థానం అభివృద్ధికి నోచుకోలేదు అని భక్తులు మంగళవారం విలేకరులకు తెలిపారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అనేక మంది భక్తుల మధ్య స్వామి వారి రాథోత్సవ కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగింది. అనంతరం స్వామి వారి భక్తులు మాట్లాడుతూ... 11 వ శతాబ్దం 1176 సంవత్సరాల చరిత్ర కలిగి చాణక్య మహారాజులు నిర్మించిన దేవాలయం , అగస్త్య మహాముని శివలింగం ఏర్పాటు చేశారు అని, ముక్కోటి దేవతలు ముచ్చటించుకునే క్షేత్రం ఈ ముచ్చట్ల మల్లికార్జున స్వామి దేవాలయం అని వారన్నారు. ఇంత చరిత్ర గల ముచ్చట్ల మల్లికార్జున స్వామి గాలిగోపురానికి ఉన్న బొమ్మలు మరియు స్వామివారి రథం శిథిలావస్థకు చేరుకున్నాయని భక్తులు వాపోయారు. స్వామివారికి 40 ఎకరాలు మాగాని ఉందని, ఆ భూముల నుండి ప్రతి సంవత్సరం దాదాపు 80,000 రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. ఏది ఏమైనా సంబంధిత అధికారులు స్పందించి ఇంత చరిత్ర గల ముచ్చట్ల దేవస్థానం ఆలయంలో ఉన్న గాలిగోపురం, రథోత్సవం ను మరమ్మత్తులు చేయించి , దేవస్థానాన్ని అభివృద్ధి బాటలో నడపాలని భక్తులు విన్నవించుకుంటున్నారు.

# కన్నుల పండుగగా మహానందీశ్వరుని రథోత్సవం









శివనామస్మరణలతో మారుమ్రోగిన మహానంది పుణ్యక్షేత్రం



మహానంది, పల్లె వెలుగు

ప్రముఖ శైవ క్షేత్రం మహానంది పుణ్య క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కామేశ్వరీ దేవి సమేత మహానందీశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. మంగళవారం ఉదయం క్షేత్రంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు శాస్త్ర యుక్తంగా,వేద మంత్రోచ్ఛారణలు , మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేక పూజలను వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. రథశాల వద్ద వేదపండితులు, రుత్వికులు,అర్చకులు కార్యక్రమాలను నిర్వహించారు.రథాంగబలి, బలిహరణహ, కొబ్బరికాయ,గుమ్మడికాయలు రథం వద్ద కొట్టి వేద మంత్రోచ్ఛారణలు మంగళ వాయిద్యాల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహానంది క్షేత్రంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాల అనంతరం ఆలయంలోని ప్రధాన రాజగోపురం గుండా ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో తీసుకొని వచ్చి రథంపై ఆశీనులు గావించారు. అనంతరం రథశాల వద్ద ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి రెడ్డి,వేద పండితులు కొబ్బరికాయలు కొట్టి అశేష జనవాహిని మధ్య రథోత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవంలో భాగంగా భక్తుల కోలాహలంతో మహానంది పుణ్యక్షేత్రంలో ఒక పండుగ వాతావరణం నెలకొంది.అశేష జనవాహిని మధ్య హర హర మహాదేవ శంభో శంకర అనే పంచాక్షరి మంత్రం పఠిస్తూ, భక్తులు రథాన్ని ఆలయ మాడ వీధుల గుండా లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్కభజన, మంగళ వాయిద్యాల నడుమ అశేష జన వాహిని మధ్య క్షేత్ర మాడవీధుల్లో రథోత్సవం నయనానందకరంగా సాగింది. రథోత్సవంలో భాగంగా భక్తుల కోలాహలంతో, మహానంది పుణ్యక్షేత్రంలో ఒక పండుగ వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పూర్ణాహుతి







**పల్లె వెలుగు శ్రీశైలం**

పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ,దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు,ట్రస్టు బోర్డు మెంబర్లు పాల్గొన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని 11 రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలలో పదోవరోజైన ఈరోజు శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు శ్రీస్వామివారి యగశాలలో చండిస్వారస్వామికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి అనంతరం పూర్ణాహుతి కలశోద్వాసన ,త్రిశూలస్నానం,జరిపారు ఈ పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేలాలు,పలు సుగంధ ద్రవ్యాలు,నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను ఆలయ ఈవో శ్రీనివాస రావు హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగపూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేశారు అనంతరం వసంతోత్సవం జరిపి వసంతోత్సవం తరువాత శ్రీచండీశ్వరస్వామిని పల్లకిలో ఆలయ మాడ వీధి గుండా ఆలయ పుష్కరిణి వద్ద తోడ్కొని వచ్చి చండీశ్వరస్వామికి వైదిక శాస్త్రంగా అవభృధస్నానం పూజలో పాల్గొన్న నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చైర్మన్ రమేష్ నాయుడు దేవస్థానం ఈవో శ్రీనివాసరావు



అర్చకులు,వేదపండితులు నిర్వహించారు శ్రీశైల క్షేత్రంలో రేపటితో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి కానున్నాయి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**పోరుమామిళ్ల 17 (పల్లె వెలుగు)**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రీయ కిశోర స్వస్థ కార్యక్రమం (ఆర్కేఎస్కే) ఆధ్వర్యంలో టేకూరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నులిపురుగుల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఇవి ప్రధానంగా మూడు రకాలని కుంకి పురుగులు, ఏలిక పాములు, నులిపురుగులు అని తెలిపారు. వీటి నివారణ కోసం 0 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి 400 మిల్లీగ్రాముల ఆల్బెండజోల్ మాత్రలను



అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, హై స్కూలులు, కళాశాలలలో పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పిల్లలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజనం తీసుకునే ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలని, బహిరంగ మలవిసర్జన చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ నియమాలు పాటించకపోతే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గి రక్తహీనతకు గురికావడం, చదువుపై శ్రద్ధ లోపించడం, నిరాశకు లోనవడం వంటి సమస్యలు తలెత్తుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేరీ ఎలీషా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామల్ రాజ్, అడోలసెంట్ హెల్త్ కౌన్సిలర్ ఓ. అనిల్ కుమార్, సామాజిక ఆరోగ్య కేంద్రం పోరుమామిళ్ల సిబ్బంది సి.హెచ్. ప్రియాంక, ఏఎన్ఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి చెత్తతో ఎరువు తయారీపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

**బద్వేల్ ఫిబ్రవరి 17 (పల్లె వెలుగు )**

స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా బద్వేల్ పట్టణాన్ని సున్నా వ్యర్థాల నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, మెప్మా ఆధ్వర్యంలో "నా పచ్చ బుట్ట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి సహకారంతో 96 ఇంటి ఎరువు తయారీ బుట్టలను ఉచితంగా పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటిలో తడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చాలని సూచించారు.



దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థాల నుంచి సంపద లక్ష్యం సాధ్యమవుతుందని తెలిపారు. ఇంటి చెత్తను ఇంటి వద్దే ఎరువుగా మార్చడం వల్ల చెత్త సమస్య తగ్గుతుందని, అదే సమయంలో ఆదాయ అవకాశాలు కూడా కలుగుతాయని పేర్కొన్నారు. ఈ విధానం అమలులోకి వస్తే పట్టణంలో శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, పట్టణ మిషన్ మేనేజర్ కళ్యాణ్ బాబు, శానిటేషన్ కార్యదర్శులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు 2025-2026 సంవత్సరానికి సంబంధించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని స్థానిక మంత్రి ఎన్ఎండి.ఫరూక్,మున్సిపల్ కమిషనర్ శేషన్న ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే మున్సిపల్ కార్మిక సిబ్బంది అందరూ కలసి రోడ్లు, కాలువలు,వీధులు అన్నీకూడా శుభ్రపరచి సకాలంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇళ్ల దగ్గరికి వెళ్లి చెత్తను స్వీకరించడం మా వార్డు నందు క్రమం తప్పకుండా విధులు నిర్వహిస్తున్నందుకు మున్సిపల్ సిబ్బంది వారికి మా తరపున మా వార్డు ప్రజల తరపున మా తెలుగుదేశం పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ అధికారి శివప్రసాద్ రెడ్డి,హనుమంత్,టీడీపీ నాయకులు నందము బాబు రావు,మహేష్ బాబు, వడ్డే నాగేంద్ర,తేజ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రుద్రవరం గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

**ఇంచార్జి ఈవో రామకృష్ణ.**



**రుద్రవరం. పల్లె వెలుగు :**

రుద్రవరం గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజల సహకరించాలని ఇన్చార్జి ఈవో రామకృష్ణ తెలిపారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంచార్జి ఈవో రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ముఖ్యంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వ్యాపారులు, ప్రజలు సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు. గత 5 నెలలుగా తాను ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి త్రాగునీరు, పారిశుధ్యం మరియు వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని, భవిష్యత్తులో ఈ సేవలను మరింత పటిష్టం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సిబ్బంది కొరత ఉన్నప్పటికీ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పన్నుల వసూలు ప్రక్రియను కొనసాగిస్తున్నామని, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 20 నుండి 22 వరకు గ్రామంలో జరగనున్న పెద్దమ్మతల్లి జాతరను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, పారిశుధ్యం మరియు తాగునీటి వసతులను కట్టుదిట్టంగా ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీల్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.?

# పిల్లల ఆరోగ్యం కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం-డాక్టర్ అమర్నాథ్ రెడ్డి



**రుద్రవరం. పల్లె వెలుగు :**

చిన్న పిల్లలు మరియు కిషోర బాలల కడుపులో చేరిన నులిపురుగుల వలన పిల్లలలో తీవ్రరక్తహీనత పోషకాహార లోపాలు ఏర్పడి, వారి శారీరక మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలు,కిశోర బాలలు తరుచు కడుపులో నులిపురుగుల వలన బాధపడుతుంటారని దీని నివారణ కొసం ప్రతి 6నెలకు ఒక సారి ఆల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్ర వేసుకోవలసి ఉంటుందని అన్నారు.నులిపురుగుల భారిన పడకుండా ఉండాలంటే పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తమ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెరిగిన చేతి గోళ్లను ఎప్పటికప్పుడు చిన్నవిగా కట్ చేసుకోవాలని,ఆహారం తీసుకోవడానికి ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత శుభ్రంగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయారాదన్నారు.బయట తిరిగేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించాలన్నారు. కూరగాయలు పళ్ళను శుభ్రమైన నీటితో కడిగి ఉపయోగించాలన్నారు. తర్వాత ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు కళాశాలలలో ఉన్న 3235 మంది విద్యార్థులకు గాను 3170 మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రసూల్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార ఉద్యోగులు సమ్మెకు నోటీస్

ఉద్యోగులు పాలనా పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పోలాకి సహకార సొసైటీ ఉద్యోగులు అధ్యక్షుడు బైరి భాస్కరరావుకు మంగళవారం సమ్మెనోటీస్ అందజేశారు. సమ్మెనోటీస్ అందజేస్తున్న సొసైటీ సీఈవో, సిబ్బంది:ఉద్యోగులు పాలనా పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పోలాకి సహకార సొసైటీ ఉద్యోగులు అధ్యక్షుడు బైరి భాస్కరరావుకు మంగళవారం సమ్మెనోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో బి.రాంబాబు మాట్లాడుతూ ఉద్యోగులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం కాకపోవడంతో సమ్మెనోటీస్ అందజేస్తున్నామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ప్యాపిలీ గ్రామానికి చెందిన భవనాసి మధుసూదన్ (35), తండ్రి మద్దిలేటి, వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. సోమవారం రాత్రి సుమారు 9:20 గంటల సమయంలో మధుసూదన్ తన ఆటో ఏపీ 39 ఔణ 9756 లో గుత్తి వైపు నుండి వచ్చి, ప్యాపిలీ గ్రామంలోకి వెళ్లడానికి వైభవ్ ధాబా సమీపంలో యుటర్న్ తీసుకుంటున్నారు. అదే సమయంలో మహారాష్ట్ర నుండి స్టీల్ లోడ్‌తో తమిళనాడు వైపు వెళ్తున్న లారీ (టీఎన్ 34 ఏఖీ 9229) ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పల్టీ కొట్టడంతో డ్రైవర్ మధుసూదన్ తలకు తీవ్ర రక్తగాయమైంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్సులో బాధితుడిని డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మధుసూదన్ మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. లారీ డ్రైవర్ తమిళనాడులోని ఈరోడ్ జిల్లాకు చెందిన మహేంద్రన్ గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జేఈఈ మెయిన్స్ లో వెలాసిటీ విద్యార్థుల ప్రభంజనం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నిన్న ప్రకటించిన జెఈఈ మైన్స్ -2026 ఫలితాలలో వెలాసిటీ కళాశాల విద్యార్థిని మద్రి మనీషా 99.23 పర్సంటైల్ సాధించి నంద్యాల విద్యార్థుల కీర్తి, ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారు. అలాగే కళాశాల విద్యార్థులు కె. తనీష్ 96.54 పర్సంటైల్, పి. నాగ కిరణ్ 92.85 పర్సంటైల్, జె. భరత్ 92.94 పర్సంటైల్ సాధించి కళాశాల ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల కరస్పాండెంట్ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈసారి ఎన్ టి ఎ నిర్వహించిన జెఈఈ మైన్స్ ఫేజ్-1 పరీక్షలు చాలా కష్టతరంగా ఉన్నప్పటికీ వెలాసిటి విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనతో ఘన విజయాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతటి ఘన





విజయాలు సాధించడానికి సహకరించిన అధ్యాపక వర్గానికి అభినందనలు తెలియజేశారు. కళాశాల అకడమిక్ హెడ్ మాధవీ లత మాట్లాడుతూ, పటిష్ఠ ప్రణాళిక మరియు క్రమబద్ధమైన షెడ్యూల్తో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశామని, ఏప్రిల్లో జరగనున్న ఫేజ్-2 పరీక్షల్లో కూడా విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనాముల్ హాసన్, వైస్ ప్రిన్సిపాల్స్ చంద్రశేఖర్ & గంగాధర్, కోఆర్డినేటర్స్ సరిత & జ్యోతి మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# అరుణాచల శివాలయం విగ్రహ ప్రతిస్థాపన





**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 17**

నందవరం మండల పరిధిలో కనకవీడు గ్రామం లో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు వారి సమక్షంలో అరుణాచల శివాలయం ప్రతిష్టాపన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం బుధవారం రోజున మొదలవుతుందని పెద్దలు నిర్ణయించారు. ఉదయము గంగపూజ, గోవు పూజ, ఆలయ యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్య హవా ఛానము, అఖండ దీపారాధన, కంకణధారణ ఋత్విక వరణం, పంచగవ్య ప్రాశనం, నవగ్రహ, పంచకల్శ, సకల దేవత కలశ, సర్వతో భద్రం మండల ఆహ్వాన ప్రధాన కలశ స్థాపనలు నూతన విగ్రహాలకు శిల్ప దోష పరిహారా ర్ధం పంచామృతం, అభిషేక పూర్వక జలాధివాసం, హారతి తీర్థ ప్రసాదం, సాయంత్రం వేళ,అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, వాస్తు రక్షగ్నో హోమం, హారతి తీర్థ ప్రసాదం జరుగును, ఈ కార్యక్రమం మూడు రోజులు పాటు జరుగును అదేవిధంగా యంత్ర స్థాపన ప్రాణప్రతిష్ట శ్రీశైలం గురువుగారు శ్రీ మల్లికార్జున శాస్త్రి తో జరుగుతుందని పెద్దలు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రోజునశ్రీ గణపతి, సుబ్రహ్మణ్యం, నందీశ్వర, శిఖర కలశ,నవగ్రహ, ధ్వజస్తంభ, శ్రీ అబిత కుల షాంబికసమేత శ్రీ అరుణాచలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన జరుగును ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నదానం జరుగును అదేవిధంగా 21 వ తేదీ శనివారం ఉదయం 10:30 గంటల నుండి 12 గంటల వరకు శ్రీ పార్వతీ పరమేశ్వరి కళ్యాణోత్సవం జరుగును గ్రామ ప్రజలు భక్తాదులు తెలిపారు.?

# ముజఫర్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక శోభ

## వైభవంగా అమావాస్య వేడుకలు-భక్తులతో కిక్కిరిసిన ప్రాంగణం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరం 32వ వార్డు ముజఫర్ నగర్ లో కొలువైన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించింది. అమావాస్యను పురస్కరించుకుని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. తెల్లవారుజాము నుండే భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అన్నదాత సుఖీభవ: దాతల ఉదారత ఈ వేడుకల్లో భాగంగా రామదారి గోత్రానికి చెందిన రాజశేఖర్ - రాజ్యలక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు స్వామివారిపై భక్తితో రూ. 10,116 విరాళాన్ని అందజేసి, అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ అర్చకులు విరుపాక్షయ్య స్వామి శాస్త్రోక్తంగా పూజలు





నిర్వహించిన అనంతరం, దాతల చేతుల మీదుగానే భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున రాజశేఖర్-రాజ్యలక్ష్మి, రమేష్-సుజాత దంపతులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ విస్తరణకు పిలుపు.. అనంతరం ఆలయ అధ్యక్షులు దాసరి మోహన్ మాట్లాడుతూ, భక్తుల సహకారంతోనే ఆలయంలో అమావాస్య వేడుకలు, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాలు దిగ్విజయంగా జరుగుతున్నాయన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో త్వరలోనే అదనపు గదుల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. స్వామివారి ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దాతలు ఉదారంగా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మారుమోగిన హనుమాన్ నామస్మరణ సాయంత్రం భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి సంకీర్తనలతో ముజఫర్ నగర్ వీధులు మారుమోగాయి. భక్తుల భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి.ఆంజనేయులు, వి.చంద్ర, వి.విజయ్ కుమార్, వి.నరసింహులు, వి.కృష్ణ, టి.నాగిరెడ్డి, బాలరాజు, శేఖర్, బాలప్ప మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓంకారం హుండీ లెక్కింపు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 17:**

మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రానికి సంబంధించిన హుండీని మంగళవారం రాత్రి లెక్కించారు. తాత్కాలిక హుండీని తెరచి లెక్కించగా 86 వేల 587 రూపాయల ఆదాయం వచ్చినది. శాశ్వత హుండీలను తెరచి లెక్కించగా ఒక లక్ష 25 వేల ఎనభై ఏడు రూపాయలు ఆదాయము లభించింది. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఫెస్టివల్ ఆఫీసర్ జనార్ధన, దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్, అర్చకులు చక్రపాణి శర్మ, సేవా కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదం పై విద్యార్థులకు అవగాహన అవసరం

## డాక్టర్ ప్రసాద్ ఆయుర్వేదిక్ ఎండి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 17**

పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోఇన్నర్ వీల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజ్ఞ డిగ్రీ కాలేజీ కళాశాలలో విద్యార్థులకు ఆయుర్వేదిక్ డాక్టర్ ప్రసాద్ ఎండి ఆయుర్వేదిక్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు, విద్యతోపాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మన దేశంలో ఆయుర్వేదిక్ తరతరాల నుండి వైద్యం అందుతుందని నేటి తరం కూడా ఆయుర్వేదపై అవగాహన కొరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ ప్రసాద్ తెలిపారు.ముఖ్యంగా ఇన్నర్ విల్ ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల మహిళలలో ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను క్లుప్తంగా తెలుసుకోవచ్చున్నారు, ఇలాంటి కార్యక్రమాల పట్ల అవగాహనతో పాటు ఒకింత భయం కూడా పోతుందని ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల ఇన్నర్ విల్ అధ్యక్షులు ప్రధాన







కార్యదర్శి ఇతర సభ్యులందరినీ ఆయన అభినందించారు రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమంలో చేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ వై కవిత, సెక్రెటరీ బైసాని ఉమామహేశ్వరి, మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం పై అవగాహన పెంచుకోవాలని మహిళల్లో వైద్య సంబంధించి ఎన్నో సమస్యలు ఉంటాయని వాటిని తెలుసుకోవడం ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలుస్తాయని వారన్నారు. గాయత్రీ దేవి ,అనసూయ, లావణ్య మరియు ప్రజ్ఞ కాలేజ్ ప్రిన్సిపల్ హేమలత ఆయుర్వేదం పై క్లుప్తంగా ప్రసంగించారు.

# ఆది జాంభవ అరుంధతి సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం విజయవంతం

**ఫిబ్రవరి 17.**



కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా విచ్చేయు భక్తులకొరకు ఆదిజాంబవ అరుంధతి సేవసమితి అధ్యక్షులు మొరుగు ముత్యాలు ఫౌండర్ జనరల్ సెక్రెటరీ బక్కని నర్సింగ్ రావు గారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ మరియు మంచి నీటీ (చలివేంద్రం) పంపిణీ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అలాగే అధ్యక్షులు ఫౌండర్ సెక్రటరీ గార్లు మాట్లాడుతూ అతితొందరలో పూర్తిస్తాయిలో అన్నదానం, మజ్జిగ లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు సేవచేయడానికి ముందువరుసలో ఉంటామని తెలియజేసారు ఈసేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపిన కొమ్ముసుదర్శన్ తుడుం శ్రీనివాస్ బక్కని కుమార్ మాజీ ఎంపీపీ రామారం సుజాత బుడిగే జగన్ మంకి రాజు కంచెమిది సంతోష్ చౌక్కాపురం శ్రీరాములు చినింగిని మల్లేష్ మంచాల రాజలింగం రామారం రమేష్, చినింగిని మల్లేష్, తుడుం యాదగిరి సైదులు మహారాజ్ కొమ్ము రవి బండారి నర్సింగ్ రావ్ గుద్దేల రాము మళగళ్ల శివ కుమార్ బి. మధు బోడ వెంకటేష్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు అలాగే మీడియా ప్రతినిధులకు సీనియర్ నాయకులకు పేరు పేరునా ధన్యవాదములు తెలియజేసారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రామకృష్ణ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం

**ప్రభుత్వ చెక్కును అందజేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామానికి చెందిన బోయ రామకృష్ణ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. మంగళవారం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి మృతుడి నివాసానికి చేరుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి భరోసా: ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రామకృష్ణ మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనపై స్పందించిన ప్రభుత్వం, బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేసింది. ఈ మేరకు మంజూరైన చెక్కును ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



మృతుడి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి: ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "కుటుంబ యజమానిని కోల్పోవడం అత్యంత బాధాకరం. రామకృష్ణ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం. కూటమి ప్రభుత్వం పేద ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటుంది. బాధిత కుటుంబానికి భరోసా కల్పించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.



కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు: సకాలంలో స్పందించి ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు మరియు ప్రభుత్వానికి రామకృష్ణ కుటుంబ సభ్యులు, నన్నూరు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# రహదారుల పై గుంతల పూడ్చివేత పనులను వేగవంతం చేయాలి

**రోడ్ల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదు**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రహదారుల పై గుంతల పూడ్చివేత పనులను వేగవంతం చేయాలని అదే విధంగా రోడ్ల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో రోడ్లకు సంబంధించిన పాట్ హోల్స్ పనుల పురోగతిపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంతలు లేని రోడ్లు ('పాట్ హోల్ ఫ్రీ రోడ్స్') నిర్మించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రోడ్ల పరిస్థితి ఎలా ఉందనే దాని మన జిల్లాకు మంచి ర్యాంక్ తీసుకొని రావాలన్నారు. రోడ్ల మీద గుంతలు పూడ్చే పనులలో బడ్జెట్ ను



సద్వినియోగం చేసుకొని సకాలంలో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదనంగా బడ్జెట్ అవసరమైతే అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. ప్రతిపాదనలు సిద్ధం చేసేటప్పుడు, ఏయే రోడ్లు అత్యంత అధ్వాన్నంగా ఉన్నాయో వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రధాన రహదారులపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మీ పరిధిలో గుంతలు ఉన్న రోడ్డు పొడవు ఎంత ఉంది అందుకు సంబంధించి బడ్జెట్ ఎంత వచ్చింది? సంబంధిత పని ఎప్పటికి పూర్తవుతుంది? (ఇప్పటివరకు ఎంత పూర్తయింది?) అదనంగా బడ్జెట్ అవసరమైతే ప్రభుత్వానికి ప్రతిపాదనలు (ప్రతిపాదనలు) పంపారా లేదా? అనే విషయాలను కలెక్టర్ ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ కమిషనర్ లను, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ లను ఆరా తీసి అందుకు సంబంధించిన నివేదికలు సిద్ధం చేసి తనకు పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, పంచాయతీ రాజ్ ఇంజినీర్ శ్రీనివాసులు, వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ బుగ్గలో ఆధ్యాత్మిక సందడి: వైభవంగా శ్రీ రామేశ్వర స్వామి తేరు మహోత్సవం



స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఓర్వకల్లు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాల్వ బుగ్గలో వెలసిన శ్రీ భ్రమరాంబికా సమేత బుగ్గ రామేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం జరిగిన స్వామివారి తేరు (రథోత్సవం) మహోత్సవంలో పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి మరియు టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు: ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి , మల్లెల రాజశేఖర్ వారికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఉత్సాహంగా సాగిన రథోత్సవం: పూజా కార్యక్రమాల అనంతరం, భక్తుల జయజయధ్వానాల మధ్య ప్రారంభమైన తేరు మహోత్సవంలో వారు పాల్గొని రథాన్ని లాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "లోక కళ్యాణం కోసం, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ బుగ్గ రామేశ్వరుడిని ప్రార్థించాను. ఈ పురాతన క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం" అని పేర్కొన్నారు. టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ హర్షం: ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం క్షేత్రాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ వేడుకను చూడటానికి నియోజకవర్గ నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, రెవెన్యూ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# న్యూకేటగిరీ విభాగంలో వేటపాలెం వృషభాలు విజయం



**మహానంది, పల్లె వెలుగు**

మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్లబల ప్రదర్శన రెండవ రోజు మంగళవారం కొనసాగాయి. మహానంది న్యూకేటగిరీ విభాగంలో ఎడ్ల జతలు పోటీపడ్డాయి. ఇందులో వేటపాలెం గ్రామం, చుండూరు మండలం, బాపట్ల జిల్లా ఆర్కే బుల్స్ ఎడ్ల జత 4,386 అడుగుల దూరాన్ని లాగి మొదటి స్థానంలో నిలిచి రూ.75,000వేలు కైవసం చేసుకున్నాయి. గొల్లపల్లి, దువ్వూరు మండలం, కడప జిల్లా కుమ్మెత చంద్ర ఓబుల రెడ్డి ఎడ్ల జత 3,800 అడుగుల దూరాన్ని లాగి రెండవ బహుమతి రూ.60,000 వేలు గెలుచుకున్నాయి. రాయవరం, లింగాల మండలం, నాగర్ కర్నూల్ జిల్లా,తెలంగాణ రాష్ట్రం, అక్షరారెడ్డి అనన్య రెడ్డి ఎడ్ల జతలు 3,709 దూరాన్ని లాగి మూడవ బహుమతి రూ.50,000 గెలుపొందారు. పుల్లలచెరువు రాచర్ల మండలం, మార్కాపురం జిల్లా నక్క శ్రీనివాసులు నక్క వెంకటేశ్వర్లు ఎడ్ల జత 3,414 దూరాన్ని లాగి రూ. 40,000,కోట కందుకూరు ఆళ్లగడ్డ మండలం నంద్యాల జిల్లా గోన నరసింహ రెడ్డి ఎడ్ల జత 3,082 దూరాన్ని లాగి రూ.30,000, రాయవరం లింగాల మండలం నాగర్ కర్నూల్ జిల్లా, ధనుష్ రెడ్డి ఎడ్ల జత 2,861 దూరాన్ని లాగి రూ.20000 కైవసం చేసుకున్నారు. ఈ పోటీలను నంద్యాల కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ ఎండి ఫయాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ను బాధితునికి అందజేస్తున్న ఎస్ఐ బోరగాల అశోక్

**-సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతికి ప్రశంసల వెల్లువ**

**మొగుళ్ళపల్లి పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి17**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన ఉల్వపాటి శ్రీను సుమారు రూ. 14 వేల రూపాయల విలువచేసే తన మొబైల్ ఫోన్ పోగొట్టుకొని..మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఎస్ఐ బోరగాల అశోక్ మొబైల్ ఫోన్ ను కనుగొనాల్సిందిగా సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ కానిస్టేబుల్ ఏ జ్యోతిని ఆదేశించారు. దీంతో ఎస్ఐ బోరగాల అశోక్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ ఏ జ్యోతి సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయడంతో..సాంకేతిక సహకారంతో మొబైల్ ఫోన్ ను గుర్తించారు. గుర్తించిన మొబైల్ ఫోన్ ను మొగుళ్లపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ బాధితునికి స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. విజయవంతంగా మొబైల్ ఫోన్ ను కనుగొన్న కానిస్టేబుల్..సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతికి పలువురు ప్రశంసలు కురిపించారు. నిరంతరం 24 గంటల పాటు ప్రజాసేవకు అంకితమవుతున్న మొగుళ్ళపల్లి పోలీసుల సేవలకు ప్రజలు ఫిదా అవుతున్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కేసముద్రం, ఫిబ్రవరి 17**



కేసముద్రం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మండల కార్యాలయంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో, కేసముద్రం మున్సిపాలిటీ అంబేడ్కర్ సెంటర్ లో పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి నర్సింగం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ కు, పార్టీ నాయకులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఎంపిపి ఓలం చంద్రమోహన్, మాజీ మండల అధ్యక్షులు జాటోతు హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్, నూతన కౌనిలర్ లు దూడపాక కృష్ణ, ఘనపారపు రమేష్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కూన భద్రాద్రి, బానోత్ దేవేందర్, నల్ల కిరణ్, శోభన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లకు అభినందనల వెల్లువ



**కేసముద్రం, ఫిబ్రవరి 17**



కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ లను మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల సీనియర్ నాయకులు బండారు దయాకర్, తౌర్య తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మహమూద్ పట్నం గ్రామ పార్టీ అధ్యక్షుడు మిట్టగడుపుల యాకుబ్, భూక్యరామ్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, వెంకన్న, మహేందర్, కాట్రపల్లి గ్రామ ఉప సర్పంచ్ చాగంటి యాదగిరి, వార్డు సభ్యులు జల్లే మహేష్, పుట్ట ధనమ్మ, కాలేపాక కలమ్మ, కాలేపాక కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ ధర్మారం తండాలో పీఎం పోషణ్ సోషల్ ఆడిట్

**కేసముద్రం, ఫిబ్రవరి 17**



కేసముద్రం మండలం లోని ధర్మారం తండా ప్రాథమిక పాఠశాలలో పీఎం పోషణ్ సోషల్ ఆడిట్ టీం సెస్ సీనియర్ పరిశోధకులు బి.సంపత్ పర్యవేక్షణలో మంగళవారం పాఠశాలను సందర్శించారు. సందర్శనలో భాగంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజన రికార్డులను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సీహెచ్ శ్రీనివాస్, కె.యేసుబాబు, శృతి మహేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలు తీరు, రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, సీహెచ్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## నూతన వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు



**కేసముద్రం, ఫిబ్రవరి 17**

గ్రామ పంచాయతి వార్డ్ సభ్యులకు 5 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతువేదికలో ప్రారంభించారు. మండలం లోని అర్పనపల్లి, భవానీగడ్డ తండా, భూక్యరాం తండా, క్యాంపు తాండ, చంద్రుతండ, ఇంటికన్నె, కల్వల, కాట్రపల్లి, కోరుకొండపల్లె, మహమూద్ పట్నం, సప్పిడిగుట్ట తండ, తౌర్య తండా, ఉప్పరపల్లి, వెంకటగిరి గ్రామాల నుండి పాల్గొన్న నూతన వార్డు సభ్యులకు గ్రామ అభివృద్ధికి సంబందించిన 19 అంశాలపై శిక్షణ కల్పించారు. ఎంపీడీఓ క్రాంతి మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ చట్టం 2018లో పొందుపరిచిన వివిధ ముఖ్యంశాలలో గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు, పారిశుద్ధత, చెట్లను పెంచడం, వృక్ష సంపద, వీధి దీపాల పర్యవేక్షణ, మరుగుదొడ్ల నిర్మాణంలో చేపట్టే చర్యలు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్, మండల పంచాయతీ అధికారి హరీష్, ట్రైనర్ లు రమణ మూర్తి, నాగార్జున, శ్రీను, రాజకుమార్, వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఆస్తి, నీటి పన్ను కలెక్షన్ లలో మరింత పురోగతి తీసుకొని రావాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఆస్తి, నీటి పన్ను కలెక్షన్ లలో మరింత పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు..కలెక్టరేట్ లో కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పురోగతి పనుల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను, నీటి పన్ను కలెక్షన్



లలో పురోగతి తీసుకొని రావడంతో పాటు ట్రేడ్ లైసెన్స్ లో కూడా మరింత పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంలో పురోగతి తీసుకొని రావడంతో పాటు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా పెండింగ్ లో ఉన్న లే అవుట్ పర్మిషన్ లను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించండి: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి వినతి

**జీవో నంబర్ 272 రద్దు చేయాలని కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ కోరిక**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ కోరారు. మంగళవారం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జీవో 272పై చర్చ: ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మరియు విశ్వబ్రాహ్మణ సంఘీయులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 272 వల్ల



స్వర్ణకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవోను సమీక్షించి, విశ్వబ్రాహ్మణుల ప్రయోజనాలను కాపాడేలా అసెంబ్లీ వేదికగా గళం విప్పాలని ఎమ్మెల్యే చరితమ్మ ప్రత్యేకంగా అభ్యర్థించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే: విశ్వబ్రాహ్మణుల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. స్వర్ణకారుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వీటిని ఖచ్చితంగా ప్రభుత్వం దృష్టికి



తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అన్ని కులవృత్తుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆమె భరోసా ఇచ్చారు. పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌చార్జ్ సుతారు రాఘవేంద్ర , సిద్దయ్య ఆచారి, సోమయ్య ఆచారి, తిమ్మయ్య ఆచారి, శేఖర్ ఆచారి, ప్రవీణ్ ఆచారి, చరణ్ ఆచారి మరియు విశ్వబ్రాహ్మణ సంఘానికి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ స్వామి సన్నిధిలో పరమశివుని పరిణయోత్సవం

**కనులపండువగా శివపార్వతుల కళ్యాణం.. భక్తులతో కిక్కిరిసిన ఆలయం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

"జయ గురుదత్త.. శ్రీ గురుదత్త.. ఓం నమః శివాయ" అనే శివనామ స్మరణతో కర్నూలు నగరం మారుమోగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో స్థానిక శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తి పారవశ్యంలో భక్తులు: మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో తెల్లవారుజాము నుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం వేళ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల వేదికగా ఆది దంపతులైన శివపార్వతుల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. లోక కళ్యాణం



కోసం జరిగిన ఈ అద్భుత ఘట్టాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆధ్యాత్మిక చైతన్యం: ఆలయ ట్రస్ట్ సభ్యులు మరియు మాతృమండలి సభ్యులు దగ్గరుండి కళ్యాణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తి సంకీర్తనలు, జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల



వితరణ చేపట్టారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ ఆధ్యాత్మిక వేడుకలో ఆలయ ట్రస్ట్ బోర్డు ప్రతినిధులు, మాతృమండలి సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు మరియు నగర భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# డ్వాక్రా మహిళలకు ఏపీ సర్కార్ తీపి కబురు

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కానుక.**
**పిల్లలు చదువులకు చేయూతనిచ్చిన ఏపీ సర్కార్**
**పేదలకు పెళ్లి భారాన్ని తగ్గించిన ఎన్ ఏ ప్రభుత్వం.**

**ఆదోని (పల్లె వెలుగు):**




డ్వాక్రా మహిళలకు ఏపీ సర్కార్ తీపికబురు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా సాధికారత దిశగా మరో రెండు అద్భుత పథకాలను ప్రారంభిస్తున్నారు. పిల్లల చదువుల కోసం, కుమార్తె పెళ్లి కోసం ఇక అప్పుల బాధలు ఉండవు ఎన్టీఆర్ విద్యాలక్ష్మి పథకం మీ పిల్లల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది. రుణం రూ. 10,000 నుండి రూ. 1,00,000 వరకు. వడ్డీ కేవలం పావలా వడ్డీ (4%) మాత్రమే.ప్రయోజనం పాఠశాల, కాలేజీ ఫీజులు మరియు ఇతర విద్యా ఖర్చుల కోసం.వాయిదాలు గరిష్టంగా 48 నెలల్లో చెల్లించే వెసులుబాటు.ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి పథకం ఆడబిడ్డ పెళ్లి భారాన్ని తగ్గించేందుకు ఈ ప్రత్యేక రుణ సదుపాయం.రుణం: రూ. 10,000 నుండి రూ. 1,00,000 వరకు. వడ్డీ: కేవలం పావలా వడ్డీ (4%). చెల్లింపు: 48 నెలల సులభ వాయిదాలలో.త్వరితగతిన దరఖాస్తు చేసిన 48 గంటల్లోనే నేరుగా బ్యాంక్ ఖాతాలో నగదు జమ ప్రారంభ తేదీ మార్చి 8, 2026.అర్హత డ్వాక్రా సంఘంలో కనీసం 6 నెలల సభ్యత్వం ఉండాలి. ప్రత్యేకత సెర్ప్ (ఎస్ ఈ ఆర్ పి) 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ బహుమతి అదనపు కానుకగా యానిమేటర్లకు సీసీలకు పథకాలు అమలు.

## శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కేసముద్రం మున్సిపాలిటీలో మారని క్రైస్తవుల దీనస్థితి

ప్రత్యేక స్థలము లేక శవాన్ని నీటి గుంతలోనే పూడ్చిన దయనీయ పరిస్థితి.



**కేసముద్రం, ఫిబ్రవరి 17**
:కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో క్రైస్తవుల దీనస్థితి రోజుకింత దయనీయంగా మారుతుంది. ఎంతో గొప్పగా కేసముద్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఎన్నో ఏళ్లుగా క్రైస్తవుల సామాజిక అవసరాలు మాత్రం తీరడం లేదు. మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన సందిరి ఈశ్వర్ సోమవారం రాత్రి చనిపోయాడు. అతనిని మంగళవారం సమాధి చేయడం కొరకు పెద్దాయి చెరువు వద్దకు తీసుకొచ్చారు. క్రైస్తవులకు సమాధుల కొరకు ప్రత్యేక స్థలం లేనందున, పెద్దాయి చెరువు మత్తడి వద్ద త్రోవ పక్కన ఉన్న కొంచెం ఖాళీ స్థలంలో సమాధి చేయడం కొరకు గోయి తీశారు. ఇంటి వద్ద నుంచి శవమును సమాధి చేయడం కొరకు తీసుకొని వచ్చేసరికి సమాధి నిండా నీళ్లు వచ్చాయి. గత్యంతరం లేక వేరే చోట స్థలం లేనందున ఆ నీటిలోనే సమాధి చేశారు. ఈ దయనీయమైన పరిస్థితిని చూసి అక్కడికి వచ్చిన వార్డు కౌన్సిలర్, బంధువులు, మిత్రులు, ప్రతి ఒక్కరు కన్నీటి పర్యంతమయ్యారు. కేసముద్రం మండల కేంద్రంలో సమాధుల స్థలం కొరకు క్రైస్తవులు, మండలానికి వచ్చిన ప్రతి ఎమ్మార్వోకు, స్థానిక నాయకులకు, జిల్లా కలెక్టర్ కు, ప్రతి ఎమ్మెల్యేకు, చెప్పుకుంటూ వస్తున్నాకానీ ఇంతవరకు క్రైస్తవ స్మశాన వాటిక కొరకు స్థలంను కేటాయించి ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరం. గతంలో కూడా ఇలానే చాలా సార్లు జరిగినవి. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు నాయకుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకుపోయినా క్రైస్తవుల దీనస్థితిని అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించిన వారు ఒక్కరు లేరు. ఇప్పటికైనా స్థానిక తహశీల్దార్, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ కార్యవర్గం, క్రైస్తవుల దీనస్థితిని సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చేరవేసి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని క్రైస్తవుల స్మశాన వాటిక కొరకు కేటాయించేలా చూడాలని, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ చొరవ తీసుకొని త్వరగా కేసముద్రం మునిసిపాలిటీ కేంద్రంలో క్రైస్తవుల సమస్యలను పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి అన్నారు.

## వెల్దండలో అత్యవసర కృత్యాలకు ఇక్కట్లు




**వెల్దండ ఫిబ్రవరి 17 ప్రతినిధి /రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**
వెల్దండ మండల కేంద్రంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ పనుల నిమిత్తం గ్రామాల నుంచి నిత్యం వందలాది మంది ప్రజలు, ప్రయాణికులు, కార్మికులు, మహిళా ఉద్యో గులు, విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి, జిల్లా నాగర్ కర్నూల్, శ్రీశైల పుణ్యక్షేత్రం బయలుదేరు ప్రయాణి కులు వెల్దండ మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. కాగా మండల కేంద్రంలో మరుగుదొడ్లు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో మూత్రశాలకు వెళ్లాల్సి వస్తే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొన్నది. పంచాయతీ నిధులనుంచి నిర్మించాల్సి ఉన్నా.. ప్రజా ప్రతినిధులు ,అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మూత్రశాలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వయోడెక్ట్‌కు నిధుల మంజూరు

**పాతపట్నం, ఫిబ్రవరి 17**
పాతపట్నంలో ఫ్లైఓవర్ వంతెన నమూనా మార్పుతోపాటు వయోడెక్ట్‌కు అదనంగా రూ. 8. 60కోట్లు మంజూరయ్యాయని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల ఎనిమిదో తేదీన ఆంధ్రజ్యోతిలో ఎనిమిదేళ్లుగా శీర్షికతో ఫ్లైఓవర్ పనులు నత్తనకడన సాగడంపై కథనం ప్రచురితమయ్యింది. ఆలయప్రాశస్త్యాన్ని కేంద్రంలోని ఔధికారులకు అధికారులకు వివరించి భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలుగకుండా ఉండేందుకు వీలుగా నమూనామార్చేలా ఒప్పించేందుకు చేసిన కృషి ఫలించిందని పేర్కొన్నారు. కేంద్రమంత్రిని ఎమ్మెల్యేతోపాటు టీడీపీ నాయకులు పైల బాబ్జీ, సైలాడ సతీష్, బండి రవివర్మ, అక్కంద్ర సన్యాసిరావు, శాసనపురి మధుబాబు, రఘుబాబు, రుంకు చలపతిరావు, కరకవలస మన్మోథరావు, శివాల చిన్నయ్య తదితరులు కలిశారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో యుక్తి ఇన్నోవేషన్ డ్రైవ్







**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 17 (పల్లె వెలుగు ):**
నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) విభాగం, "నిపుణుల మార్గదర్శకత్వం ద్వారా యుక్తి కోసం ఆలోచనలను మార్గదర్శకత్వం" అనే థీమ్‌తో ఇన్నోవేషన్ షోకేస్ 2026ను నిర్వహించింది, యుక్తి 2.0 ఇన్నోవేషన్ రిపోజిటరీలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు విద్యార్థులలో ఆవిష్కరణ, సృజనాత్మకత మరియు నిర్మాణాత్మక ఆలోచనల అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమంలో ప్రధాన లక్ష్యం; ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలలోని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, ముఖ్యంగా, మొత్తం 240 మంది సభ్యులు యుక్తి పోర్టల్‌లో విజయవంతంగా నమోదు చేసుకున్నారు, ఇది సంస్థ యొక్క ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో మరియు పరిశోధన, అభివృద్ధి మరియు వ్యవస్థాపక కార్యకలాపాలపై విద్యార్థుల పెరుగుతున్న ఆసక్తిని ప్రదర్శించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది; అధ్యక్షుడు డాక్టర్ జి. సౌమ్య ప్రారంభోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది, సమకాలీన సామాజిక మరియు సాంకేతిక సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యార్థులలో వినూత్న ఆలోచన, పరిశోధన ధోరణి మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. తరువాత ఆమె విద్యార్థులు యుక్తి వంటి వేదికలను ఉపయోగించి జాతీయ స్థాయిలో తమ ఆలోచనలను ప్రదర్శించాలని, వారి విద్యా జ్ఞానాన్ని ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చుకోవాలని ప్రోత్సహించారు; స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ యొక్క స్పోక్ చేసిన అంతర్దృష్టి ప్రసంగంతో సెషన్ మరింత ఊపందుకుంది. షర్మిల, జాతీయ ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొనడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు, ఆలోచన సమర్పణలో ఉన్న విధానాలను వివరించారు, యుక్తి రిపోజిటరీకి తోడ్పడటం వల్ల కలిగే ప్రయోజనాలను హైలైట్ చేశారు మరియు పోటీ వేదికలలో తమ వినూత్న భావనలను నమ్మకంగా ప్రదర్శించడానికి విద్యార్థులను ప్రేరేపించారు.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, పి. లావణ్య, యుక్తి పోర్టల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, డాక్యుమెంటేషన్ అవసరాలు, మూల్యాంకన ప్రమాణాలు మరియు ఆలోచనలను మెరుగుపరచడం మరియు అప్‌లోడ్ చేయడంలో ఉన్న క్రమబద్ధమైన దశల గురించి వివరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించారు, విద్యార్థులు ఆలోచన సమర్పణ యొక్క సాంకేతిక మరియు విధానపరమైన అంశాలను స్పష్టంగా అర్థం చేసుకున్నారని నిర్ధారించుకున్నారు. వివిధ విభాగాల నుండి వచ్చిన అన్ని అధ్యాపక రాయబారులు మార్గదర్శకత్వంలో చురుకైన పాత్ర పోషించారు. ప్రదర్శనలో భాగంగా, విద్యార్థులు తమ నూతన భావనలను చురుకుగా ప్రదర్శించారు. ఉద్భవిస్తున్న సాంకేతికతలు, స్థిరమైన అభివృద్ధి, సామాజిక ఆవిష్కరణలు, డిజిటల్ పరిష్కారాలు, పర్యావరణ పరిరక్షణ మరియు కమ్యూనిటీ–ఆధారిత సమస్య పరిష్కార విధానాలు వంటి విభిన్న డొమైన్‌లను కవర్ చేస్తూ, ప్రతి ప్రజెంటేషన్‌ను అధ్యాపక సభ్యులు మరియు మార్గదర్శకులు జాగ్రత్తగా సమీక్షించారు. వారు నిర్మాణాత్మక అభిప్రాయం, మెరుగుదల కోసం సూచనలు మరియు సాంకేతిక ఇన్‌పుట్‌లను అందించారు. స్పష్టత, సాధ్యాసాధ్యాలను మెరుగుపరచడానికి, సెషన్ యొక్క ఇంటరాక్టివ్ స్వభావం విద్యార్థులను అర్థవంతమైన చర్చలలో పాల్గొనడానికి, వారి ప్రాజెక్ట్ లక్ష్యాలను మెరుగుపరచడానికి, నిపుణుల సూచనలను పొందుపరచడానికి మరియు సమర్పణకు ముందు వారి ప్రతిపాదనలను బలోపేతం చేయడానికి ప్రోత్సహించింది. ఫలితంగా ఉత్పాదక ఆలోచనల మార్పిడి మరియు సహకార అభ్యాసం జరిగింది. ప్రజెంటేషన్లు మరియు మార్గదర్శక సెషన్‌ల తర్వాత, కొన్ని వినూత్న ఆలోచనలు మరింత సమీక్ష మరియు మూల్యాంకనం కోసం యుక్తి పోర్టల్‌కు విజయవంతంగా అప్‌లోడ్ చేయబడ్డాయి, ఇది ఈవెంట్ యొక్క ఆచరణాత్మక ఫలితాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమం యుక్తి ఇన్నోవేషన్ రిపోజిటరీ గురించి అవగాహన పెంచడమే కాకుండా విద్యార్థులలో ఆవిష్కరణ, జట్టుకృషి, పరిశోధన ధోరణి మరియు వ్యవస్థాపక మనస్తత్వం యొక్క సంస్కృతిని కూడా పెంపొందించింది. ఇన్నోవేషన్ షోకేస్ 2026 అనేది క్యాంపస్‌లోని ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసిన, సాంప్రదాయ విద్యావేత్తలకు మించి ఆలోచించమని విద్యార్థులను ప్రోత్సహించిన, ఆలోచనల ధ్రువీకరణ మరియు అభివృద్ధికి నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందించిన మరియు అర్థవంతమైన పరిశోధన, ఆవిష్కరణ మరియు సామాజిక సహకారం వైపు విద్యార్థులను మార్గనిర్దేశం చేయడంలో సంస్థ యొక్క ఇన్నోవేషన్ కౌన్సిల్ పాత్రను బలోపేతం చేసిన స్ఫూర్తిదాయకమైన మరియు ప్రభావవంతమైన చొరవ అని నిరూపించబడింది.

## కెసి కెనాల్ పరిశుభ్రతలో ప్రజల పాత్ర కీలకం







నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
కర్నూలు నగర పరిధిలో కెసి కెనాల్‌ను పరిశుభ్రంగా పరిరక్షించడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇంజనీరింగ్, జలవనరుల శాఖ అధికారులతో కలిసి కార్ల్ మార్క్స్ నగర్, అశోక్ నగర్, వినాయక ఘాట్ ప్రాంతాల్లో కెసి కెనాల్‌ను పరిశీలించారు. కెనాల్‌లో చెత్తాచెదారం పారవేయకుండా నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది, జలవనరుల శాఖ లస్కర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. దెబ్బతిన్న ప్రదేశాల్లో రక్షణ వలయానికి తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. కెనాల్‌లోకి డ్రైనేజీ కాలువల నీరు చేరుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి మళ్లింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నడిబొడ్డున ప్రవహించే కెనాల్ నగరానికి అందాన్ని చేకూర్చేదిగా ఉండాలని, అయితే పరిసర ప్రాంతాల ప్రజలు చెత్త పారవేయడం వల్ల అపరిశుభ్ర పరిస్థితులు నెలకొనడం ఆవేదనకరమన్నారు. నీటి ప్రవాహం లేని సమయంలో పరిస్థితి మరింత దయనీయంగా తయారై, దోమలు తదితర విషకీటకాలు విస్తరించి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. రక్షణ వలయాలను ధ్వంసం చేసి చెత్త పారవేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. కెనాల్ శు భ్రత, మరమ్మతుల కోసం ప్రజాధనం వ్యయమవుతోందని గుర్తుచేశారు. కెసి కెనాల్‌లో త్వరలో స్వచ్ఛత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు బాధ్యతతో వ్యవహరించి ఇకపై చెత్తను నగరపాలక వాహనాలకు అప్పగించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, నగరపాలక సంస్థ ఎస్ఈ రమణమూర్తి, డిఈఈ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లిలో బాధిత కుటుంబాలకు చిలువేరు పరామర్శ

ఇరు కుటుంబాలకు నగదుతో పాటు 1 క్వింటా బియ్యం అందజేత
సమ్మిగౌడ్ సేవలు పట్ల అభినందనలు తెలిపిన గ్రామస్తులు.






**కేసముద్రం, ఫిబ్రవరి 17**
:కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన యూత్ సభ్యులు జినుకల శ్రవణ్ తాత జినుకుల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. అదే గ్రామానికి చెందిన నడిగడ్డ వెంకటయ్య గుండెపోటుతో మరణించగా ఇరు కుటుంబాలను మంగళవారం గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం జినుకుల సోమయ్య కుటుంబానికి రూ. 25 వందలు ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం, వెంకటయ్య కుటుంబానికి రూ. 2వేల ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దస్రు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఏ కుటుంబం ఆపదలో ఉన్న విషయం తెలియజేయగానే వెంటనే స్పందించి వారికి ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నందుకు సమ్మయ్య గౌడ్ కి కాట్రపల్లి గ్రామం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి వ్యక్తి ప్రజలకు అందుబాటులో ఉండి తాను చేస్తున్న సేవలు మరువలేనివని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదరబోయిన సూరయ్య, కొండపల్లి రాకేష్ రెడ్డి, యాకాంబరం, పుట్ట ప్రభాకర్ గౌడ్, చీకటి ప్రశాంత్ గౌడ్, మహేష్, సురేష్, రాజేష్, శ్రావణ్, వెంకన్న, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల నిర్వహణకు 500 కోట్ల నిధులు మంజూరు







**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17,**
గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని,గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతనంగా ఎన్నికైనములుగు,వెంకటాపూర్,మల్లంపల్లి,గోవిందరావుపేట 4 మండలాల సర్పంచ్ లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ తయారీ ,తడి చెత్త పొడి చెత్త నిర్వహణ స్టాల్ లను మంత్రి పరిశీలించారు.అనంతరం ములుగు,మల్లంపల్లి మండలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారుఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచుల పాత్ర కీలకంగా ఉంటుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం పై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, పాలకులుగా ఉంటూ సేవకులుగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. గ్రామాల లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులకు అందరికీ ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని,గ్రామ అభివృద్ధి పై పాలక మండలి ఆధ్వర్యం లో గ్రామ సభలు నిర్వహించాలని, ఉపాధి హామీ పథకం లో కార్మికుల సంఖ్య పెంచేలా చూడాలని అన్నారు.సుమారు 500 కోట్ల రూపాయల నిధులను గ్రామ పంచాయతీ లకు అందించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించాలి అనే అంశాల పై ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులకు మరిన్ని అదనపు బాధ్యతలు కల్పించి బాల్యవివాహాల నిర్మూలన, గ్రామాలలోని అత్యంత పేదరిక లో ఉన్న వారిని గుర్తించడం,మహిళ సంఘాలను ప్రోత్సహించడం, అభివృద్ధి పై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.శిక్షణ తరగతులకు విచ్చేసిన నూతన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టంగూర్చి,అదేవిధంగా సర్పంచుల విధులు వారి బాధ్యతలపై ఐదు రోజులపాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా పంచాయతీ అధికారి, ఆత్మ కమిటీ చైర్మన్ , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో వేసే సిరా గుర్తు ఎందుకు అంత తొందరగా పోదు

**(పల్లె వెలుగు):**
అసలు బ్లూ ఇంక్ వెనుక ఉన్న హిస్టరీ ఏంటి? ఎన్నికలు అంటే గుర్తొచ్చేది సిరా గుర్తు! చూపుడు వేలిపై వేసే ఈ సిరా గుర్తు మనం ఓటు వేశామో లేదో చెబుతుంది.. అలాగే దొంగ ఓట్లు పడకుండా అడ్డుకుంటుంది. చేతి వేలిపై వేసిన బ్లూ ఇంక్ తొందరగా చెరిగిపోదు కాబట్టి ఎన్నికల అధికారులు దశాబ్దాలుగా దీన్ని ఓటింగ్‌లో వినియోగిస్తున్నారు. మరి ఇంత ప్రత్యేకమైన ఇంక్ ఎవరికైనా అందుబాటులో ఉంటుందా? దీని మరక అంత తొందరగా పోదు? దీన్ని ఎవరు తయారు చేస్తారు? అసలు ఈ చెరిగిపోని సిరా వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ఎన్నికల్లో వేసే సిరా గుర్తు ఎందుకు అంత తొందరగా పోదు? అసలు బ్లూ ఇంక్ వెనుక ఉన్న హిస్టరీ ఏంటి? ఎన్నికలు అంటే గుర్తొచ్చేది సిరా గుర్తు! చూపుడు వేలిపై వేసే ఈ సిరా గుర్తు మనం ఓటు వేశామో లేదో చెబుతుంది.. అలాగే దొంగ ఓట్లు పడకుండా అడ్డుకుంటుంది. చేతి వేలిపై వేసిన బ్లూ ఇంక్ తొందరగా చెరిగిపోదు కాబట్టి ఎన్నికల అధికారులు దశాబ్దాలుగా దీన్ని ఓటింగ్‌లో వినియోగిస్తున్నారు. మరి ఇంత ప్రత్యేకమైన ఇంక్ ఎవరికైనా అందుబాటులో ఉంటుందా? దీని మరక అంత తొందరగా పోదు? దీన్ని ఎవరు తయారు చేస్తారు? అసలు ఈ చెరిగిపోని సిరా వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ బ్లూ ఇంక్‌ను ఎప్పుడు తీసుకొచ్చారు? దేశంలో తొలిసారి ఎన్నికలు నిర్వహించిన సమయంలో ఎన్నికల సంఘం చాలా సమస్యలు ఎదుర్కొంది. వాటిలో ముఖ్యమైనది దొంగ ఓట్లు. ఒకసారి ఓటు వేసిన వాళ్లు మళ్లీ మళ్లీ



వస్తుండటంతో వావటిని ఎలా అడ్డుకోవాలో తెలియక ఎన్నికల అధికారులు తలలు పట్టుకున్నారు. ఆ తర్వాత సుదీర్ఘ మేదో మథనం తర్వాత చేతి వేలిపై చెరిగిపోని సిరా గుర్తు వేయాలనే ఆలోచన వచ్చింది. అదే బ్లూ ఇంక్ పద్ధతి. దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు తీసుకొచ్చిన ఈ బ్లూ ఇంక్ పద్ధతిని దశాబ్దాలుగా ఎలక్షన్ కమిషన్ అమలు చేస్తున్నది. 1962 ఎన్నికల్లో తొలిసారిగా ఈ చెరగని సిరాను ఉపయోగించారు. సుకుమార్ సేన్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిగా ఉన్నప్పుడు దీన్ని తీసుకొచ్చారు. వాడుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.33 కోట్ల ఖర్చుతో 26 లక్షల వయల్స్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఉపయోగించింది. అయితే ఈసారి 26.55 లక్షల వయల్స్‌ను ఆర్డర్ చేసింది. దీనికోసం రూ.55 కోట్ల వరకు ఖర్చు చేసింది. ఎన్నికల సంఘం ఆర్డర్ చేసిన వయల్స్ ఒక్కో దాంట్లో 10 మిల్లీ లీటర్ల సిరా ఉంటుంది. ఒక్క సీసాతో దాదాపు 700 మంది ఓటర్ల వేళ్లపై సిరా గుర్తు వేయవచ్చు. ఎవరు తయారు చేస్తారు? ఓటు వేసిన వారి చూపుడు వేలిపై రాసే ఈ స్పెషల్ ఇంక్‌ను భారత ఎన్నికల సంఘం మాత్రమే తయారు చేయిస్తుంది. మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే సంస్థ ఒక్కటే ఈ ఇండెలబుల్ ఇంక్‌ను తయారు చేస్తుంది. దీని తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారు. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు కూడా ఈ ఫార్ములా తెలియదు. కేవలం సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్ట్‌లకు మాత్రమే ఈ ఇంక్ తయారీ విధానం తెలుసు. రిటైర్మెంట్ లేదా అనుకోని కారణాలు ఏర్పడినప్పుడు మాత్రమే.. నమ్మకస్తులైన తర్వాతి ఉద్యోగులకు ఈ ఫార్ములాను బదిలీ చేస్తారు. సిరా గుర్తు తొందరగా ఎందుకు చెరిగిపోదు! ఈ సిరా తయారీకి సిల్వర్ నైట్రేట్ రసాయనాన్ని ఉపయోగిస్తారు. సిల్వర్ నైట్రేట్ ఈ సిరాను ప్రకృతిలో ఫొటోసెన్సిటివ్‌గా చేస్తుంది. దీని కారణంగా సూర్మరశ్మి తాకినప్పుడు ఈ సిరా ముదురు రంగులోకి మాత్రమే మారుతుంది. ఈ సిరా వేలిపై పూసినప్పుడు గోధుమ రంగులో ఉంటుంది. ఆ తర్వాత కొంత సమయానికి ముదురు ఊదా రంగులోకి.. ఆపై నల్లగా మారుతుంది. కాగా, ఈ సిరాలో వాడే సిల్వర్ నైట్రేట్.. మన శరీరంలోని ఉప్పుతో కలిసినప్పుడు అది సిల్వర్ క్లోరైడ్‌గా తయారవుతుంది. ఇది చర్మానికి అతుక్కుని ఉంటుంది. నీరు లేదా ఇతర రసాయనాల ద్వారా తొలగించలేకుండా తయారవుతుంది. చర్మ కణాలు పాతబడి.. మృతకణాలు ఒక్కొక్కటిగా రాలిపోయినప్పుడు మాత్రమే ఈ సిరా గుర్తు క్రమంగా అదృశ్యమవుతుంది. 25 దేశాలకు మన దగ్గరి నుంచే ! ఎన్నికల్లో ఉపయోగించే ఈ సిరాను కేవలం భారత్‌లో మాత్రమే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలు కూడా వాడుతున్నాయి. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేసియా, నేపాల్, దక్షిణాఫ్రికా సహా 25కి పైగా దేశాలు మన సిరాను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ఎంపీవీఎల్ కంపెనీ ఎండీ ఇర్ఫాన్ వెల్లడించారు.

# కుటుంబ సర్వే.. 59 శాతమే-సాంకేతిక సమస్యలు

**(పల్లె వెలుగు):**
అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జిల్లాలో నత్తనడకన సాగుతోంది. ఓ వైపు సాంకేతిక సమస్యలు.. మరోవైపు వేధిస్తున్న సిబ్బంది కొరత.. ఇంకోవైపు ప్రజల నుంచి ఆశించినస్థాయిలో స్పందనలేక సర్వే సక్రమంగా సాగడం లేదు. కుటుంబ సర్వే.. 59 శాతమే! జమ్ములో ఇంటింటా సర్వే చేస్తున్న సచివాలయ ఉద్యోగులు. జిల్లాలో నత్తనడకన సాగుతున్న ప్రక్రియఅర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జిల్లాలో నత్తనడకన సాగుతోంది. ఓ వైపు సాంకేతిక సమస్యలు.. మరోవైపు వేధిస్తున్న సిబ్బంది కొరత.. ఇంకోవైపు ప్రజల నుంచి ఆశించినస్థాయిలో స్పందనలేక సర్వే సక్రమంగా సాగడం లేదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వలంటీర్ల ద్వారా ఈ సర్వే చేపట్టగా.. ఇష్టానుసారంగా వివరాలు నమోదు చేశారనే విమర్శలు ఉన్నాయి. కుటుంబ మ్యాప్ కూడా తప్పులతడకగా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా కుటుంబాలు లేకపోయినా ఉన్నట్లు మ్యాపింగ్ చేసేశారు. అప్పట్లో తప్పుల సవరణకు అవకాశం ఇవ్వలేదు. గత ప్రభుత్వ తప్పిదాల కారణంగా ప్రస్తుత కూటమి పాలనలో అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, తల్లికివందనం, ఆటోడ్రైవర్ల సేవలో తదితర సంక్షేమ



గతేడాది డిసెంబరులో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభించారు. జనవరి పదో తేదీలోగా సర్వే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో ఏ పథకం వర్తింపజేయాలన్నా లబ్ధిదారుల వివరాలు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. కాగా సర్వే సకాలంలో పూర్తికాకపోవడంతో గడువు ఈ నెల పదో తేదీ వరకూ పొడిగించారు. అయినప్పటికీ జిల్లాలో సోమవారం నాటికి 59.27 శాతం మాత్రమే సర్వే పూర్తయింది. ప్రక్రియ ఇలా.. జిల్లాలో 7,36,450 కుటుంబాలు ఉండగా, ఇప్పటివరకు 4,36,521 కుటుంబాల సర్వే (59.27) పూర్తయింది. జిల్లాలో అత్యధికంగా బూర్జ మండలంలో 14,206 కుటుంబాలకుగాను 11,669 కుటుంబాల సర్వే పూర్తిచేశారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో 42,181 కుటుంబాలు ఉండగా, అందులో 21,065 కుటుంబాల సర్వే మాత్రమే (49.96శాతం) చేశారు.

# ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



**కేసముద్రం, ఫిబ్రవరి 17**
ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సజావుగా జరిగే విధంగా అన్ని శాఖల వారు సహకరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ తో కలిసి అన్ని శాఖల వారితో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 18 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగునని, మొదటి సంవత్సరం విద్యార్థులు 4158, రెండవ సంవత్సరం విద్యార్థులు 4129, మొత్తం 8287 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారి, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ ఉంటారని, విద్యార్థులకు సీసీ కెమెరా నిఘాలో పరీక్షలు నిర్వహించబడునన్నారు. విద్యార్థులు కళాశాల లాగిన్ లో హాల్ టికెట్లను తీసుకొన వచ్చని, హాల్ టికెట్లపై ప్రిన్సిపల్ సంతకం లేకుండా హాజరు కావచ్చని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, విద్యుత్, వైద్య, రెవిన్యూ, పోస్టల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇంచర్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17**
ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు కలిసి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన త్యాగాలు, నాయకత్వం చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఆయన పాత్ర విశిష్టమని కొనియాడారు. తెలంగాణ కోసం పోరాడి సాధించిన మహా నేత ఎల్లకాలం ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిపాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు, సంక్షేమ పథకాలకు మారుపేరు కేసీఆర్ అని రైతుబంధు మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ ఆసరా పెన్షన్ లు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించారు అని వారు అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూప్రజా సేవ చేయాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కర్కా సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పూజరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సోనివేని కుమార్ స్వామి, మాజీ వార్డు మెంబర్ శానబోయిన రాంబాబు, బరిగల పల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన వీరబోయిన రాజేందర్, రమేష్ రెడ్డి , చిక్కుల దేవేందర్, నాగేందర్, పొడిశెట్టి రవీందర్ మాజీ వార్డ్ నెంబర్, బాలేని దేవేందర్, గుల్ల జగన్ ముదిరాజ్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# కెసి కెనాల్ పరిశుభ్రతలో ప్రజల పాత్ర కీలకం







నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగర పరిధిలో కెసి కెనాల్‌ను పరిశుభ్రంగా పరిరక్షించడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇంజనీరింగ్, జలవనరుల శాఖ అధికారులతో కలిసి కార్ల్ మార్క్స్ నగర్, అశోక్ నగర్, వినాయక ఘాట్ ప్రాంతాల్లో కెసి కెనాల్‌ను పరిశీలించారు. కెనాల్‌లో చెత్తాచెదారం పారవేయకుండా నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది, జలవనరుల శాఖ లస్కర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. దెబ్బతిన్న ప్రదేశాల్లో రక్షణ వలయానికి తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. కెనాల్‌లోకి డ్రైనేజీ కాలువల నీరు చేరుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి మళ్లింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నడిబొడ్డున ప్రవహించే కెనాల్ నగరానికి అందాన్ని చేకూర్చేదిగా ఉండాలని, అయితే పరిసర ప్రాంతాల ప్రజలు చెత్త పారవేయడం వల్ల అపరిశుభ్ర పరిస్థితులు నెలకొనడం ఆవేదనకరమన్నారు. నీటి ప్రవాహం లేని సమయంలో పరిస్థితి మరింత దయనీయంగా తయారై, దోమలు తదితర విషకీటకాలు విస్తరించి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. రక్షణ వలయాలను ధ్వంసం చేసి చెత్త పారవేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. కెనాల్ శుభ్రత, మరమ్మతుల కోసం ప్రజాధనం వ్యయమవుతోందని గుర్తుచేశారు. కెసి కెనాల్‌లో త్వరలో స్వచ్ఛత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు బాధ్యతతో వ్యవహరించి ఇకపై చెత్తను నగరపాలక వాహనాలకు అప్పగించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, నగరపాలక సంస్థ ఎస్ఈ రమణమూర్తి, డిఈఈ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

## సదస్యం,నాగవల్లి,ధ్వజావరోహణ











పల్లె వెలుగు శ్రీశైలం

నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీస్వామి అమ్మవార్ల నిత్యకల్యాణ మండపంలో సదస్యం,నాగవల్లి,ఆస్థానం కార్యక్రమం నిర్వహించారు సదస్యం కార్యక్రమంలో వేదపండితులచే వేదస్వస్తి,నిర్వహించి నాగవల్లి కార్యక్రమంలో శివరాత్రి పర్వదినం రోజున కల్యాణోత్సవం జరిపించబడిన అమ్మవారికి ఆగమశాస్త్రం సంప్రదాయం ప్రకారం మెట్టెలు,నల్లపూసలను సమర్పించారు అనంతరం బ్రహ్మోత్సవాలలో భాగంగా ధ్వజావరోహణ నిర్వహించారు ఈ ధ్వజావరోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటిరోజున మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ప్రారంభ సూచకంగా బ్రహ్మోత్సవాలకు సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ ఆలయ ధ్వజస్తంభంపై ఆవిష్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేసి దేవస్థానం అర్చకులు, దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు,ఈవో శ్రీనివాసరావు దంపతులు, ఫస్ట్ బోర్డు మెంబర్లు,ధ్వజపటాన్ని కిందకు దించారు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రేపు జరిగే అశ్వవాహనం పుష్పోత్సవం, శయణోత్సవం,శ్రీస్వామి అమ్మవారి ఏకాంతసేవతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# జాతిపిత.. దార్శనిక నేత 'ప్రణబ్‌జీ

పల్లె వెలుగు

నా లక్ష్యం ఏంటో మీకు తెలుసు. శాఖల కేటాయింపులు ముఖ్యం కాదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే నాకు ముఖ్యం' యూపీఏ ప్రభుత్వంలో చేరిన కేసీఆర్‌ను ఏ శాఖ కావాలని అడిగినప్పుడు ఆయన నుంచి వచ్చిన సమాధానాన్ని 'ది కొలిషన్ ఇయర్స్ 1996–2012' ఆత్మకథలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గుర్తు చేసుకున్నారు. 'ప్రణబ్‌జీ నా లక్ష్యం ఏంటో మీకు తెలుసు. శాఖల కేటాయింపులు ముఖ్యం కాదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే నాకు ముఖ్యం' యూపీఏ ప్రభుత్వంలో చేరిన కేసీఆర్‌ను ఏ శాఖ కావాలని అడిగినప్పుడు ఆయన నుంచి వచ్చిన సమాధానాన్ని 'ది కొలిషన్ ఇయర్స్ 1996–2012' ఆత్మకథలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ తపనకు, తండ్లాటకు ఇంతకు మించిన కొలమానం ఏముంటుంది? ఆయన జెండా, ఎజెండా తెలంగాణ. పిడికెడు మందిని వెంటేసుకుని జీవితకాల గమ్యాన్ని పుష్కర కాలంలోనే సాధించిన సంకల్ప వీరుడు. ప్రపంచ రాజకీయ చిత్రపటంలో ఎదగాల్సినంత ఎత్తుకు ఎదిగిన నాయకుడు. కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. ఇవాళ ఆయన ఎత్తు తగ్గిస్తాం..ఆనవాళ్లు లేకుండా చేస్తాం.. కేసులు పెట్టి అంతు చూస్తాం..అంటే అయ్యే పనేనా? ఈ వికృతాన్ని తెలంగాణ ప్రజలు అంగీకరిస్తారా?



ఆమోదిస్తారా? పదేండ్ల అనంతరం బీఆర్ఎస్ పాలనను తెలంగాణ ప్రజలు వద్దు అనుకున్నారంటే..అర్థం కేసీఆర్‌ను తిరస్కరించినట్టు కాదు. తెలుగు రాజకీయాల్లో ఉన్న సంకేతాత్మక దౌర్భాగ్యం. నేతలు అడ్డగోలు హామీలతో ఆశ పెడితే..ప్రజలు నమ్మి ఎండమావుల వెంట పరుగెత్తటమే సంకేతాత్మక దౌర్భాగ్యం. 'పింఛన్ ఇప్పుడు తీసుకుంటే రూ.2 వేలే.. అదే మేం అధికారంలోకి వచ్చినంక తీసుకుంటే రూ.4 వేలు' అని ముసలోళ్లను ఆశ పెట్టిండు. 'రైతు భరోసా ఇప్పుడు తీసుకుంటే రూ.10 వేలే..అదే మేం అధికారంలోకి వచ్చినంక తీసుకుంటే రూ.15 వేలు' అని రైతులను మోసం చేసిండు. 'మేం అధికారంలోకి వస్తే కళ్యాణలక్ష్మి కింద ఆడబిడ్డకు తులం బంగారం' పోలుపొందులేని హామీలతో ఓటర్లను బోర్లేసింద్రు. అట్లా కొలువు మీదికొచ్చిన దినపొద్దు నుంచి ఈ పొద్దు దాకా పరిపాలనను, రాష్ట్ర భవిష్యత్తును గాలికి వదిలేసి కేసీఆర్, ఆయన కుటుంబం మీద ప్రయోగించని అస్త్రం లేదు. విసరని పాచిక లేదు. శోధించని ఫైల్ లేదు. పరిశోధించని కోణం లేదు. విచారించని అంశం లేదు. కరెంటు కమిషన్..కాళేశ్వరం ప్రాజెక్టు తనిఖీలు..ఫోన్ ట్యాపింగ్..ఈ కార్ రేసింగ్.. అట్లా ఎన్ని చేసినా ఎక్కడా కేసీఆర్ వెంట్రుకను కూడా పట్టలేకపోయింద్రనేది నిర్వివాదం. సీఎంగా కుర్చీ ఎక్కిన నాటి నుంచి నిలువెల్లా తెలంగాణ ద్వేషభావమే. వచ్చీ రావటంతోనే తెలంగాణ సాంస్కృతిక ప్రతీకల విధ్వంసానికి పూనుకున్నడు. రాష్ట్ర అధికారిక చిహ్నం మార్చిండు. తెలంగాణ తల్లి విగ్రహం తీసేసిండు..సచివాలయంలో రాజీవ్‌గాంధీ బొమ్మ తెచ్చిపెట్టిండు. గద్దరన్న ప్రతిమను ఊరవతల నిలబెట్టి ..బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని తీసుకొచ్చి రవీంద్రభారతిలో పొందిచ్చిండు. ఇప్పుడా ఆగడాలు అవధులు దాటి, సిట్ విచారణ పేరుతో కేసీఆర్ మీద పోలీసులను ప్రయోగించిండు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన జాతిపితను హేళన చేసిండు. అదే నోరు ఇంకింత పెగిలి ఎన్టీఆర్‌ను ఎత్తుకున్నది. జాతీయ సొత్తు అని కీర్తించింది. భారతరత్న ప్రతిపాదన తెచ్చింది. చంద్రబాబుకు తెలంగాణలో జీవం పోసే బహురూపుల జిత్తులే ఈ ఎత్తులు.

# ప్రతి పౌరుడు తమ బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాలి






ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17,

ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య విజయవంతమైన వాజేడు, వెంకటాపురం మండలాల సమావేశం. హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యులు కుంట ఏడుకొండలు, గోగులమూడి హరికృష్ణ, పిల్లల లీలారాణి ప్రతి పౌరుడు తమ బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాలని, వాటి పట్ల అవగాహన కలిగి గొప్ప సమాజం కోసం కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అన్నారు. వెంకటాపురం మండల అధ్యక్షులు రాయుడు జయరాజు అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగిన వాజేడు, వెంకటాపురం రెండు మండలాల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయని వాటినీ నిరోధించడానికి ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకొని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం లీగల్ ప్రొసీజర్ తో తమ జాతీయ మానవ హక్కుల కమిటీ తీవ్రంగా కృషి చేస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ, కుంట ఏడుకొండలు, పిల్లల లీలారాణి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు గాదే శ్రీనివాసచారి, జిల్లా కమిటీ సభ్యులు లూర్ద్ రాజు, గుర్రం సుభాషిని, గుర్రం రాజేష్, శెట్టిపల్లి రామకృష్ణ, మంగపేట మండల ఉపాధ్యక్షులు గుడిసేవ నాగేశ్వరరావు, ములుగు వెంకటాపూర్ మండల ఉపాధ్యక్షులు పులాల రమేష్,వాజేడు, వెంకటాపురం మండలాలలోని మహిళా సంఘాల ప్రతినిధులు, సామాజిక ఉద్యమకారులు, విద్యావంతులు సుమారుగా 400 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకర్షించాయి. అనంతరం ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాజేడు మండల కమిటీని ప్రకటించారు. వెంకటాపురం మండల కమిటీలో స్వల్ప మార్పు చేర్పులు చేసి పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటించారు.

# ములుగు జిల్లా వ్యాప్తంగా గుప్పు మంటున్న గుడుంబా

ములుగు జిల్లా బ్యూరో,



ములుగు జిల్లా పరిధిలోని అనేక గ్రామాలలో అక్రమ మద్యం (గుడుంబా) తయారీ మరియు విక్రయం బహిరంగంగా జరుగుతున్నప్పటికీ, సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గుడుంబా తయారీ కేంద్రాలు రోజు రోజుకీ పెరుగుతూ ఉండటం వల్ల ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. ముఖ్యంగా యువత గుడుంబాకు బానిసలవుతూ కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయి. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు కేవలం చూపు చర్యలకే పరిమితమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుడుంబా తయారీకి ఉపయోగిస్తున్న రసాయనాల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. గతంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో గుడుంబా కారణంగా విషప్రయోగ ఘటనలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ, ములుగు జిల్లాలో పరిస్థితి అదుపులోకి రాకపోవడం బాధాకరం. ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కూడా విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా ప్రజల ఆరోగ్యం మరియు భవిష్యత్తు దృష్ట్యా అక్రమ మద్యం నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు అవసరమని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు.

# సర్దుకుపోవటమే మనకు శాపమా

**పల్లె వెలుగు**









మనం మోయలేని రీతిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు ఇటీవల ఎన్నడూ చూడని కష్టకాలాన్ని సృష్టించాయి. ఎక్కువ సంఖ్యలో శ్రామికులకు ఉపాధినిచ్చే అనేక రంగాలు అధిక సుంకాలతో సతమతమైపోయాయి. సుంకాల వ్యవహారాల్లో ఏర్పడిన విపత్కర పరిస్థితి ఎటు దారితీస్తోందోనన్న ఆందోళన అధికమైపోయింది. ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు, డిజిటల్ టెక్నాలజీలు, ఫార్మా, ఐటీరంగాలు, సైనికసహకారాలు, ఎగుమతులు మాత్రమేగాక ఇంకా అనేక విషయాల్లో అమెరికాపై ఆధారపడటం మూడున్నర దశాబ్దాల్లో మనకు విపరీతంగా పెరిగిపోయింది. మన దేశం అమెరికాకు డిజిటల్ కాలనీగా మారిపోతోందన్న వ్యాఖ్యలు ఈ మధ్య ఎక్కువవుతున్నాయి. ట్రంప్ యంత్రాంగం సృష్టించిన అనిశ్చితి, భారత్‌ను ఉద్దేశించి పలికిన చిన్నబుచ్చే మాటలు మనం అనుసరిస్తున్న విధానాలపై ఎన్నో ప్రశ్నలను లేవనెత్తాయి. ఈలోగా భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందం తెరమీదకు వచ్చింది. పాత ప్రశ్నలు చల్లారకముందే కొత్త ప్రశ్నలు తలెత్తాయి. వీటికి జవాబులివ్వలేక ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఎవరి దగ్గర నుంచి ఏది కొనాలి? దిగుమతులపై పన్నులెంత ఉండాలి? ఏ వస్తువులను దేశంలోకి అనుమతించాలి? అన్నవి ఒక దేశానికుండే స్వయంనిర్ణయాత్మక అధికారాలుగా, సార్వభౌమిక హక్కులుగా భావిస్తాం. వీటికి భంగం కలిగించే రీతిలో అమెరికాభారత్ వాణిజ్య ఒప్పందం ఉండబోతోందన్న విమర్శలను ఒకపట్టాన కొట్టేయలేని పరిస్థితే కనపడుతోంది. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్ అంగీకరించిన షరతులు ఇవేనంటూ ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో ప్రకటించిన తర్వాత ఉపశమనంలేని ఉక్కపోత వాతావరణం నెలకొంది. ఒప్పందంలోని ఇబ్బందికర షరతుల నుంచే ఈ ఉక్కపోత వస్తోందని స్పష్టమవుతున్నా అది తాత్కాలికమేననీ, త్వరలో అంతా సర్దుకుపోతుందనీ, జరిగిందంతా మంచేననీ సమాధానపడటానికే ఎక్కువ ఆస్కారం ఉంది. దీనికి మూలం పాలకపార్టీ ఎప్పటి నుంచో నమ్మే భావాల్లో కూడా ఉంది. అన్ని కీలక నిర్ణయాలనూ ప్రభావితం చేస్తోన్న 10శాతం పైస్థాయి తరగతి ప్రజల మనస్తత్వం కూడా దానికి కారణమవుతోంది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అమెరికా అనుకూలతను ప్రదర్శించే రాజకీయపార్టీలు చాలా తక్కువగా ఉండేవి. వాటిల్లో ప్రధానమైంది జనసంఘ్ పార్టీ. ఈనాటి బీజేపీకి మాతృసంస్థ అయిన జనసంఘ్ అమెరికా అనుకూలతనే ఎక్కువగా ప్రదర్శించేది. ఆ దేశం అనుసరించే స్వేచ్ఛావాణిజ్య విధానాల్లాంటివే దేశంలో అమలుచేయాలని డిమాండు చేసేది. సామ్యవాద ఆదర్శాలనూ, విధానాలనూ విదేశీ సిద్ధాంతాలుగానూ, వాటితో దేశ సాంస్కృతిక జీవితానికి ప్రమాదం వస్తుందనీ ప్రకటించేది. రాజకీయ అవసరాల కోసం అమెరికా అనుకూలతను కొన్ని సందర్భాల్లో కొంత తగ్గించుకోటానికీ ప్రయత్నాలను చేసింది. సోషలిజానికీ, క్యాపిటలిజానికీ మధ్యేమార్గంగా ఉండే విధానాలనూ జనసంఘ్ నేతలు ప్రకటించారు. అవన్నీ పెద్ద ప్రభావాన్ని చూపలేదు. మందిర్‌మండల్ రాజకీయాలతో వాటి ప్రభావాలు పూర్తిగా తగ్గిపోయాయి. సరిగ్గా అప్పుడే దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు మొదలయ్యాయి. జనసంఘ్, బీజేపీలు ఎప్పటి నుంచో కోరుకున్న విధానాలను పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది.

యుగయుగాలుగా భారతీయ సమాజాన్ని వేధిస్తున్న జాడ్యాన్ని కొంతైనా పరిష్కరించడం కోసం, ఉన్నత విద్యా రంగంలో దాని ప్రభావాన్ని తగ్గించేందుకోసం తీసుకొచ్చిన ఒక పాక్షిక చర్య–అందుకోసం సరికొత్త నిబంధనలు–వాటిపై భీకరమైన కుట్రపూరిత ప్రతికూలత–ఆ పైన ఒక ఆర్భాటానికి మీడియా ఇచ్చిన ఊపు! ఒక హంగామా. దాంతో ఆ చర్యలకు విఘాతం. అసలు ఆ ఆలోచనే వెనక్కు వెళ్లిపోవడం. ఉన్నత విద్యాసంస్థల్లో కుల వివక్షను ఎదుర్కొనేందుకు తీసుకొచ్చిన నూతన యుజిసి నిబంధనల వారం రోజుల కథను ఇలా వర్ణించవచ్చు. సుప్రీంకోర్టు ఈ నిబంధనలను జనవరి 29న నిలిపేసింది. మరో తేదీన వినాలని వాయిదా వేసింది. అప్పటి వరకూ 2012 నాటి నిబంధనలే కొనసాగించాలని ఆదేశించింది. ఈ నూతన నిబంధనలకు అనేక పరిమితులున్నాయి. అయినా ఉన్నత కులాల విద్యార్థులు, బిజెపి లోని కొన్ని శక్తులతో సహ పార్టీలు గగ్గోలు పెట్టిన తర్వాతనే అత్యున్నత న్యాయస్థానం రంగ ప్రవేశం చేసింది. మీడియా అయితే దీనిపై ఉన్మాద పూరితమైన ప్రచారం నడిపించింది. ఇంత వేగంగా ప్రతిస్పందన రావడం, వరుసగా ఘటనలు జరగడంబట్టి చూస్తే ఇదంతా ఒక పథకం ప్రకారం జరిగిన నాటకమేనని చాలా మంది భావించవలసి వచ్చింది. బిజెపి నుంచి బిఎస్‌పి వరకూ రాజకీయ పార్టీలు మల్లగుల్లాలు పడ్డాయి. మొదట నూతన నిబంధనలను అన్యమనస్కంగానే ఆహ్వానించాయి. తర్వాత కోర్టు ఇచ్చిన స్టేనూ ఇవి హర్షించాయి. ఆ స్టేతో కులీన వర్గాల ఆందోళన సద్దుమణిగింది. అన్నీ యథాతథంగా మామూలు స్థితికి చేరాయి. వివక్ష వికృతాలు. యుజిసి 2026 జనవరి 11న కొత్త నిబంధనలను ప్రకటించింది. అంతకు ముందు సుదీర్ఘమైన సంప్రదింపుల ప్రక్రియ కొంతవరకూ సుప్రీంకోర్టు అజమాయిషీలో కూడా జరిగింది. ఉన్నత విద్యాసంస్థల్లో సాగే తీవ్రమైన కుల వివక్షను అరికట్టడంలో అదివరకున్న 2012 నిబంధనలు విఫలమైనాయి గనక వాటి స్థానంలో ఈ నూతన నిబంధనలు తేవాలన్నది ఉద్దేశం. రోజువారీ వేధింపులు దుర్భాషలతో పాటు శారీరకంగా హింసించడం కూడా ఆ దారుణ వివక్షలో భాగంగా వుంటుందని గుర్తు చేయవలసి వుంటుంది. 2016లో రోహిత్ వేముల, 2019లో పాయల్ తాడ్వి ఆత్మహత్యలు వేళ్లూనుకుపోయిన ఈ దారుణ జాడ్యానికి సాక్ష్యాలుగా నిలిచాయి. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఉన్నత విద్యాసంస్థలలో 2014–21 మధ్య 24 మంది ఎస్‌సి, ముగ్గురు ఎస్‌టి, 41 మంది ఒబిసి వర్గాల విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 2021లో పార్లమెంటులో చెప్పారు. ఐఐటిలు, ఐఐఎంలు, నిట్‌లు వివిధ వైద్య కళాశాలలు ఈ జాబితాలో వున్నాయి. రాష్ట్రాలు నడిపే విశ్వవిద్యాలయాలు, ఇంకా ఇతర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన వివరాలు అందుబాటులో లేవు. బహుశా ఆ సంఖ్య కూడా దిగ్భ్రాంతికరంగానే వుండొచ్చు. గత అయిదేళ్లలో విశ్వవిద్యాలయాల్లో వివక్షా ఘటనలు 118.4 శాతం పెరిగాయని యుజిసినే సుప్రీంకోర్టు ముందు ఇచ్చిన నివేదికలో అంగీకరించింది కనుక 2012 నాటి నిబంధనలు ఏ మేరకు గట్టిగా పని చేశాయన్నది దీన్నిబట్టే తెలుస్తుంది. సంవత్సరానికి 200 కంటే తక్కువ నుంచి దాదాపు 400కు పెరిగాయి. ఉన్నత విద్యాసంస్థల్లో పాతుకుపోయిన దురభిప్రాయాలు ముఖ్యంగా ఐఐటి, ఐఐఎం వంటి ఉన్నత స్థాయి సంస్థల్లో మరింత పెరుగుతాయని విశ్లేషకులు అనేకమంది చెప్పారు. 2020 డిసెంబర్‌లో విద్యా మంత్రిత్వశాఖ పాటు ముస్లింల వంటి ఉపేక్షిత వర్గాలకు చెందిన విద్యార్థులపై రోజువారీగా సాగే నిర్విరామ వివక్షతకు గురయ్యేవారి సంఖ్య పెరుగుతున్నది. దాంతో విద్యాసంస్థలలో స్వేచ్ఛాయుత అనుభవంగా వుండవలసింది పోయి మనుగడ దుర్భరంగా తయారవుతున్నది. ఆ పరిస్థితిని చక్కదిద్దే పాలనా చర్యల కోసమే యుజిసి నూతన నిబంధనలు అవసరమైనాయి. ప్రధాన తేడా అదే..మరీ ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, తెగలు, విద్యాపరంగా ఆర్థికంగా వెనకబడిన తరగతులకు చెందిన వారు, అంగవైకల్యం వున్నవారు వీటిలో ఏదైనా ఒక తరగతికి చెందిన వారిపై కేవలం మతం, కులం, జాతి, లింగం, జన్మస్థలం, శారీరక లోపం వంటి వాటిని బట్టి సాగే వివక్షను అంతమొందించడం యుజిసి నూతన నిబంధనల లక్ష్యంగా పేర్కొనబడింది. 2012 నాటి నిబంధనల స్థానంలో ఈ కొత్తవీ తీసుకురావడం అందుకే. యుజిసి పరిధిలోకి వచ్చే అన్ని విద్యాసంస్థలకూ ఈ కొత్త ఉత్తర్వులు వర్తిస్తాయి. ఐఐటిలు, ఐఐఎంల వంటి వాటిని వదిలేయడం అందుకోసమే. ఈ నిబంధనల ప్రకారం ప్రతి సంస్థలోనూ సమాన అవకాశాల కేంద్రాలు, సమతా కేంద్రాలు, సమతా దళాలు స్థాపించాల్సి వుంది. 2012–2026 నిబంధనల మధ్య అతి పెద్ద తేడా ఏమంటే ఈ దఫా ఓబిసిలను కూడా చేర్చడమే. ఉన్నత కులాలలో నిరసనకు ఇదే కారణమైంది. అంతేగాక 2012 నిబంధనలు సలహా పూర్వకమైనవి తప్ప వాటిని పాటించని సంస్థలపై ఎలాంటి చర్యలు సిఫార్సు చేసే అధికారం కల్పించలేదు. కాని 2026లో వచ్చిన ఈ నిబంధనల ప్రకారం అలాంటి వాటిపై తీవ్ర జరిమానాలు, అసలు నిధుల మంజూరులో యుజిసి పరిధి నుంచి తొలగించడం వంటి శిక్షా చర్యలకు అవకాశం కల్పించబడింది. 2012 నిబంధనల ప్రకారం వివక్ష నిరోధ అధికారి నియామకంతో పాటు ఆ అధికారి నిర్ణయాన్ని సంస్థ అధిపతికి నివేదించే అవకాశం కల్పించబడింది. కొత్త నిబంధనల్లో ఆ ప్రక్రియను మరింత విస్తరించడమేగాక వాటిని పరిష్కరించే పద్ధతులు కూడా రూపొందించబడ్డాయి. అయితే తప్పుడు ఫిర్యాదుల విషయంలో ఏం చేయాలనేది మాత్రం పాత దాంట్లో వున్నది కాస్త కొత్త దాంట్లో తొలగించారు. తలకిందులు వాదనలు. కొత్త నిబంధనలకు వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళనలో తప్పుడు ఫిర్యాదులను అరికట్టడంతో పాటు తలకిందులు (రివర్స్) వివక్షతో సహా ఉన్నత కులాల విద్యార్థులకు వచ్చే ప్రమాదాలనే వాటిపై అనేక ఊహాత్మక అంశాలను తీసుకొచ్చారు. కుల విభజనను ప్రోత్సహించడం, దారుణమైన జరిమానాల వంటి వాటినీ పేర్కొంటున్నారు. ఏడాది క్రితం వరకూ ఈ నిబంధనల ముసాయిదాకు మార్గదర్శకం వహించిందీ పర్యవేక్షించిందీ సుప్రీంకోర్టే. నిబంధనలకు తుది రూపం ఇచ్చేందుకు యుజిసికి పచ్చ జెండా ఊపిందీ అదే. అయితే ఉన్నత కులాల విద్యార్థుల ఆందోళనలతో అది ఏకీభవించి స్టే ఇచ్చినట్టు కనిపిస్తుంది. తలకిందులు (రివర్స్) వివక్ష గురించీ, కుల విభజనల ప్రజ్వలన గురించి ఉన్నత కులాల విద్యార్థులు వెలిబుచ్చుతున్న ఆందోళనలు చాలా ఊహాజనితమైనవి. కుల వివక్ష ఇప్పటికే సమాజంలోనూ, ఉన్నత విద్యాసంస్థలలోనూ చొచ్చుకుపోయి వుంది. ఈ అమానుష పద్ధతులను అరికట్టేందుకు తీసుకునే చర్యల వల్ల విభజన మరింత తీవ్రం కావడం జరగదు. ఇది చాతుర్వర్ణ వ్యవస్థను కాపాడాలనే ఆరెస్సెస్, బిజెపి వాటి వత్తాసుదార్లు దశాబ్దాలుగా వినిపిస్తున్న వికృత తర్కం మాత్రమే. హిందూ సమాజంలో వివిధ తరగతుల మధ్య సమరసత (కచ్చితంగా చెప్పాలంటే నిరావేశం, సౌహార్ద్రత) అంతకంతకూ ఎక్కువగా ఆరెస్సెస్ చెబుతూ వస్తున్నది. వివక్షకు పాల్పడిన వారిపై ఎలాంటి శిక్షలు విధించే చర్యలు వుండరాదని ఆరెస్సెస్ గట్టిగా వాదిస్తున్నది. శిక్షల విధింపుగాక నచ్చజెప్పే పద్ధతులతోనే ఈ విషయంలో హృదయ పరివర్తన తీసుకురావాలని వారి వాదన. అసలు వ్యూహం.. ఇవన్నీ కుల వివక్షను, దొంతరలను కప్పిపుచ్చే పచ్చి తప్పుడు వాదనలు మాత్రమే. వారు ఇలాంటి మాటలు వందల ఏళ్లుగా చెబుతూనే వున్నారు కాని కుల వ్యవస్థలో కాస్త కూడా మార్పు తేలేకపోయారు. కుల వ్యవస్థ అనేది సంప్రదాయంలో లోలోతుగా పాతుకుపోయి వుంది. మతగ్రంథాలు కూడా చాతుర్వర్ణ వ్యవస్థనే బోధిస్తున్నాయి. కనుక కుల విభజనను కప్పిపుచ్చాలనుకోవడం, హృదయ పరివర్తన కోసం ప్రార్థనలు చేయడం వృథా ప్రయాసే. అది అనుక్షణం కుటుంబాలు విద్యాలయాలలో మొత్తం సమాజ జీవితంలో అనుక్షణం కొనసాగించబడుతున్నది. అయితే ఆరెస్సెస్, బిజెపిలకు ఎన్నికల కత్తికి కూడా పదును పెట్టుకోవాల్సిన అవసరం వుంది. దళితులు ఆదివాసులు విస్తారమైన ఓబిసి వర్గాల మద్దతు లేకుండా తాము ఎన్నికలలో విజయం సాధించే అవకాశం చాలా తక్కువని వారికి తెలుసు. ఏవో పైపై చర్యలతో ఈ విస్తార వర్గాలను ఆకట్టుకోవడం కోసం బిజెపి ఆర్భాటం చేస్తుంటుంది. యుజిసి నిబంధనలు ఈ కోవలోకే వస్తాయి.

విశ్వవిద్యాలయాలు, కళాశాలలో కుల వివక్షకు వ్యతిరేకంగా ఒక వైఖరి తీసుకున్నట్టు కనిపించాలి. దానికోసం షరామామూలుగా ఒక పాలనా పరమైన కమిటీలు జరిమానాల పద్ధతి ప్రవేశపెట్టాలి. పాత ప్రయత్నాలు విఫలమైనాయి గనక మరింత తీవ్రమైన కొత్త పద్ధతులు తీసుకొస్తే బిజెపి కిరీటంలో మరో కలికితురాయి చేరుతుంది–అదే వారి ఆలోచన. సమరసత, కుల వివక్షపై పాలనాపరమైన పోరాటం–పరస్పర విరుద్ధమైన ఈ రెండు లక్ష్యాలను నెరవేర్చుకోవడం జరగాలంటే మొదట యుజిసి కొత్త ఉత్తర్వులను ప్రకటించాలి. తర్వాత దానికి వ్యతిరేకంగా నిరసనలు సృష్టించడం–చివరకు అస్పష్టమైన రీతిలో కోర్టు స్టే వచ్చే పరిస్థితి కల్పించడం ఒక వ్యూహంలో+ భాగమే. ఎవరో కొందరు సీనియర్ నాయకులు లేదా బృందం ముందే పథకం ప్రకారం చేశారని కాదు. ఈ ఘటనా క్రమం మాత్రం అందరినీ సంతోషపెడుతూనే హిందూ సమాజంలో కులాల అణచివేతను కప్పిపుచ్చేందుకే దారితీస్తుంది.నాటి నిబంధనల స్థానంలో ఈ కొత్తవీ తీసుకురావడం అందుకే. యుజిసి పరిధిలోకి వచ్చే అన్ని విద్యాసంస్థలకూ ఈ కొత్త ఉత్తర్వులు వర్తిస్తాయి. ఐఐటిలు, ఐఐఎంల వంటి వాటిని వదిలేయడం అందుకోసమే.

## 23వ బయో ఏషియా 2026 సదస్సుకు శ్రీకారం

### –ఈ నెల, 18న హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహాసభ

**హైదరాబాద్, ఫిబ్రవరి 17**




తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సును ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈ నెల 17, 18 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. జీవశాస్త్ర రంగంలో సాంకేతిక విప్లవానికి వేదికగా నిలిచే ఈ మహాసభకు దేశ విదేశాల నుంచి ప్రముఖులు హాజరుకానున్నారు. 'టెక్ బయో అన్‌లీష్డ్ కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో విప్లవాత్మక పరిణామాలు' అనే ఇతివృత్తంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో లైఫ్ సైన్సెస్ రంగంలో భవిష్యత్ ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశాలపై చర్చలు జరుగుతాయి. టెక్ బయో ఆవిష్కరణల్లో దేశం ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న తరుణంలో ఈ సదస్సు కీలకంగా మారింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏర్పాటు చేసే అంతర్జాతీయ ప్రదర్శనను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం సదస్సును ప్రారంభించి ప్రసంగిస్తారు. రెండు రోజుల పాటు జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, శాస్త్రవేత్తలు, జీవశాస్త్ర రంగ నిపుణులు వివిధ అంశాలపై ప్రసంగించనున్నారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో అమెరికాకు చెందిన పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం వైద్య విద్యా విభాగ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ కీలకోపన్యాసాలు చేయనున్నారు. విజ్ఞానం, సాఫ్ట్‌వేర్ సరఫరా, తదుపరి తరం బయోలాజిక్స్, ఔషధ పరిశ్రమ, బయోటెక్నాలజీ భవిష్యత్తు, కృత్రిమ మేధస్సు, పరిశోధనాభివృద్ధి, గ్లోబల్ ప్రభావం, తెలంగాణ రైజింగ్ 2047 ప్రపంచ స్థాయి జీవశాస్త్ర వాతావరణ నిర్మాణం వంటి అంశాలపై చర్చలు సాగనున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అరాచకాలపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17**




తెలంగాణలోని పలు మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన ప్రభుత్వం పోలీసు బలగాలను అడ్డుపెట్టుకొని గూండాల మాదిరిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీలు, ఎంపీలు ఎక్స్ అఫీషియో ఓట్ల పేరుతో దొంగ ఓట్లను నమోదు చేసుకొని పదవులు పొందాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని విమర్శించారు. తొర్రూరు, జనగామ, క్యాతనపల్లి, కాగజ్‌నగర్ తదితర పట్టణాల్లో చోటుచేసుకున్న ఘటనలను ప్రస్తావిస్తూ, గెలిచిన ప్రజాప్రతినిధులను కిడ్నాప్ చేసే ప్రయత్నాలు, దాడులు, బెదిరింపులు జరగడం రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతలా దిగజారాయో చూపుతున్నాయని అన్నారు. పలు చోట్ల మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ అనుచరులు దాడులు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ ఒత్తిడితో కోరం ఉన్న చోట్ల కూడా ఎన్నికలను వాయిదా వేయడం ఎన్నికల ప్రక్రియను అవమానపరిచే చర్య అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై రాష్ట్ర డీజీపీ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సంఘం సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని సాగిస్తున్న అరాచకాలకు తెలంగాణ ప్రజలే తగిన సమాధానం చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఆదిలాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల ఉపసంహారణ

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 17**

ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తక్షణమే ఉపసంహరించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవులకు నిర్వహించిన పరోక్ష ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసినందున మున్సిపాలిటీ పరిధిలో అమలులో ఉన్న ఎన్నికల నిబంధనలు ఇకపై వర్తించవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధుల ఎన్నికల అనంతరం సాధారణ పరిపాలన విధులు యథావిధిగా కొనసాగనున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు, సంబంధిత వర్గాలకు విస్తృతంగా చేరవేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ పూర్తైనందుకు సంతోషం వ్యక్తం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com